జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 229 | హైదరాబాద్, జూన్ 09 గురువారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



# కృష్ణా జలాలపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం..

## ఈ నెల 16న రిజర్వాయర్ మేనేజ్‌మెంట్ కమిటీ భేటీ

హైదరాబాద్, : శ్రీశైలం రిజర్వాయర్ నుంచి 34 టీఎంసీలకు మించి తరలించకుండా ఆంధ్రప్రదేశ్‌ను కట్టడి చేయాలని, ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణా జలాలను 50:50 నిష్పత్తిలో పంచాల్సిందేనని, వెలిగొండ సొరంగం తవ్వకం ద్వారా వచ్చిన మట్టిని రిజర్వాయర్ కుడిగట్టు వైపు ఏపీ గుత్తేదార్లు డంప్ చేయడాన్ని నియంత్రించాలని కృష్ణా రిజర్వాయర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)ను తెలంగాణ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో బోర్డు ఏర్పాటు చేసిన రిజర్వాయర్స్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఆర్ఎంసీ) మూడో సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ వాదనలు వినేందుకు కేఆర్ఎంబీ ఈ నెల 16న మూడో ఆర్ఎంసీ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు కేఆర్ఎంబీ మే నెలలో రెండు సార్లు రిజర్వాయర్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాలను నిర్వహించింది. మే 20న మొదటి సారి, 30న రెండోసారి ఆర్ఎంసీ భేటీ జరిగింది. అయితే వర్షాకాల సాగునీటి సన్నాహక ఏర్పాట్లలో ఉన్నందున రాలేమని తెలంగాణ కేఆర్ఎంబీకి స్పష్టం చేసింది.అదే సమయంలో శ్రీశైలం రిజర్వాయర్ నుంచి ఏపీ 34 టీఎంసీలకు మించి తరలించకుండా కట్టడి చేయాలని, కృష్ణా జలాల్లో నీటి పంపకాలను 50:50శాతం నిష్పత్తిలో పంచాల్సిందేనని, వెలిగొండ సొరంగం మట్టిని శ్రీశైలంలో కలుపొద్దని తెలంగాణ ఈఎన్‌సీ మురళీధర్ కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశారు. వాస్తవానికి ఆర్ఎంసీ సమావేశ ఎజెండాలో రిజర్వాయర్ నుంచి నీటి విడుదల (రూల్ కర్వ్), వరద జలాల మళ్లింపు, జల విద్యుదుత్పత్తి విధానాలు ఈ అంశాలే ప్రధాన ఏజెండాగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 16న హైదరాబాద్‌లోని జలసౌధలో ఏర్పాటు చేసిన ఆర్ఎంసీ మూడో సమావేశానికి తెలంగాణ ఇరిగేషన్ ఉన్నతాధికారులు హాజరవుతారా..? లేదా..? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మే నెలలో జరిగిన రెండు ఆర్ఎంసీ సమావేశాలకు తెలంగాణ దూరంగా (మిగతా 2లో..)

# అర్ధరాత్రి పబ్‌లు తెరిచి ఉంటే భౌతిక దాడులే..

### డ్రగ్స్ విషసంస్కృతికి అడ్డుకట్ట వేస్తాం: రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ, : రాత్రి గం. 11.30 తర్వాత కూడా పబ్‌లు తెరిచి ఉంటే భౌతికదాడులకు పాల్పడాలని కాంగ్రెస్ యువజన, విద్యార్థి విభాగాలకు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పబ్‌లు, అక్కడ దొరికే మత్తుపదార్థాల విషయంలో పోలీసులు చర్యలు తీసుకోవాలని, లేదంటే భౌతికదాడులు చేసైనా సరే ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట వేస్తామని అన్నారు. అమెరికా పర్యటన ముగించుకుని ఢిల్లీ చేరుకున్న ఆయన బుధవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇన్నోవా కార్లో బాలికపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనలో పోలీసులు, ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికలు, అధికారంలో భాగస్వాములైన టీఆర్ఎస్–ఎంఐఎం పార్టీలు అత్యాచారాలు, హత్యల్లోనూ భాగస్వాములయ్యాయని మండిపడ్డారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా పబ్‌లు, డ్రగ్స్ కల్చర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఆరోపించారు.మద్యం అమ్మకాల ద్వారా ఆదాయం సమకూర్చుకోవడంపై ప్రభుత్వం దృష్టిపెట్టిందని ధ్వజమెత్తారు. అలాగే పబ్‌ల వ్యాపారం వెనుక రాజులు, యువరాజులు ఉన్నారని, వారికి సంబంధించినవారే వీటిని నిర్వహిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందుకే అర్ధరాత్రి దాటినా సరే మద్యం విక్రయాలు కొనసాగేలా అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని సూత్రీకరించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక హైదరాబాద్ నగరంలో 150 పబ్‌లకు అనుమతులిచ్చారని వెల్లడించారు. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రభుత్వ స్థలంలో పబ్‌లను 24 గంటలు నిర్విరామంగా నిర్వహిస్తున్నారని, అవి బ్రోతల్ హౌజ్‌లుగా, మహిళల పికప్ పాయింట్లుగా మారాయని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్ర ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అసాంఘిక కార్యాకలాపాలకు అడ్డాగా మార్చి విశ్వనగరంగా వర్ధిల్లాల్సిన హైదరాబాద్‌ను విషనగరంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. (మిగతా 5లో..)

# త్వరలో 10 ప్రాజెక్టులకు టెండర్లు..

### ఎన్‌హెచ్‌ల కేటాయింపులో తెలంగాణకు సింహభాగమే..



హైదరాబాద్, : తెటలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణంపై కేంద్ర ఉపరితల రోడ్డు, రవాణా శాఖ ప్రత్యేక దృష్టిసారించింది. తెలంగాణ నుంచి దేశంలోని ప్రధాన నగరాలకు అనుసంధానం ఉండటం, హైదరాబాద్ ప్రపంచ నగరాల సరసన చేరడంతో తెలంగాణలోనూ జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతులు భారీగానే ఇస్తోంది. ఇందులో భాగంగానే త్వరలో పది ప్రాజెక్టు లకు టెండర్లను ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు టెండర్లు ఖరారు చేయనున్నారు. ఈ ఏడాది చివరికల్లా రూ.28, 615 కోట్ల వ్యయంతో 715 కి.మీ. మేర ఉండే 10 వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన టెండర్లు ఖరారు చేయనున్నట్లు తెలిసింది. దీనిపై ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు కసరత్తులు చేపడుతున్నారు. ఈ పది ప్రాజెక్టుల్లో ప్రధానంగా నాగ్‌పూర్–విజయవాడ 163 హైవేను 311 కి.మీ.మేరకు 3 ప్యాకేజీలుగా రూ.8994 కోట్లతో నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి రెండేళ్ల క్రితమే భూసేకరణ పూర్తయింది. కొంత వరకు రోడ్డు నిర్మాణం కూడా కొనసాగుతోంది. (మిగతా 2లో..)

# మరో బాదుడుకు రంగం సిద్ధం




హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ ఆర్టీసీ) ప్రయాణికులపై మరోసారి బాదుడుకు సిద్ధమైంది. డీజిల్ సెస్ పేరుతో ప్రయాణికుల నుంచి అదనపు ఛార్జీలను వసూలు చేయాలని నిర్ణయించింది. పెంచిన ఛార్జీలను గురువారం ఉదయం నుంచి అమలు చేస్తున్నట్టు ప్రకటించింది. కిలో మీటరు వారీగా డీజిల్ సెస్‌ను విధించాలని నిర్ణయించిన ఆర్టీసీ అందుకు స్లాబ్‌లను ఖరారు చేసింది. డీజిల్ సెస్ పెరగడంతో బస్సు ఛార్జీలను పెంచడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదని స్పష్టం చేసింది. తక్కువ దూరం ప్రయాణించే వారిపై భారం పడకుండా ఈ స్లాబ్‌లను ప్రతిపాదించింది. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సుల్లో డీజిల్ సెస్ పేరుతో కనీస ఛార్జీని రూ.5గా నిర్ణయించింది. కనిష్ఠ, గరిష్ఠ దూరాన్ని బట్టి టికెట్ల ఛార్జీలను ఖరారు చేసింది. గ్రామీణ ప్రాంత ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఎక్కువగా ఎక్కే పల్లె వెలుగు బస్సుల్లో 250 కిలోమీటర్ల దూరానికి రూ.5 నుంచి రూ.45 సెస్ పేరుతో ప్రయాణికుల నుంచి వసూలు చేయాలని నిర్ణయించింది. ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో 500 కిలోమీటర్ల వరకు రూ.5 నుంచి రూ.90 వరకు, ఎక్స్‌ప్రెస్ బస్సులో 500 కిలోమీటర్ల దూరానికి రూ.5 నుంచి రూ.90లను పెంచాలని, సూపర్ లగ్జరీలో రూ.10 నుంచి 130 రూపాయలు, డీలక్స్ బస్సుల్లో 500 కిలోమీటర్ల వరకు రూ.5 నుంచి 125 రూపాయలను, (మిగతా 2లో..)

# హజ్ యాత్రకు అన్ని ఏర్పాట్లు.. ఈనెల 20 నుంచి ప్రారంభం



హైదరాబాద్,: పవిత్ర హజ్‌యాత్రకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తుందని మైనారిటీ, ఎస్సీ కులాల శాఖ అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్పారు. ప్రతి సంవత్సరం హజ్‌యాత్ర ప్రారంభం నుంచి ముగింపు వరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. హజ్ యాత్ర ఈనెల 20 నుంచి మొదలై 30వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా బుధవారం హజ్ హౌస్‌లో హజ్ కమిటీ, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని మంత్రులు కొప్పుల ఈశ్వర్, మహమూద్ అలీ, మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు ఎ.కె. ఖాన్ నిర్వహించారు. అనంతరం మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి (మిగతా 2లో..)



# కొత్త కెప్టెన్ గా హర్మన్ ప్రీత్ కౌర్

భారత మహిళల క్రికెట్ జట్టు కొత్త కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ కౌర్ ని బీసీసీఐ ఎంపిక చేసింది. అంతర్జాతీయ క్రికెట్ కు మిథాలీ రాజ్ రిటైర్మెంట్ ప్రకటించడంతో అమె స్థానంలో హర్మన్ ప్రీత్ కౌర్ ను కెప్టెన్ గా నియమిస్తూ బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. త్వరలో శ్రీలంకతో జరగబోయే వన్డే, టీ20 సిరీస్ లకు జట్టును ప్రకటిస్తూ హర్మన్ ప్రీత్ కౌర్ కు పగ్గాలు అప్పగించింది. శ్రీలంక పర్యటనలో భాగంగా టీంఇండియా మూడు టీ20 మ్యాచ్ లు(జూన్ 23, 25, 27), 3 వన్డేలు(జూలై 1, 4, 7) ఆడనుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ రెండు ఫార్మాట్లలో కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా, స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరిచనుంది.

(మిగతా 2లో..)






# మండలంలో అక్రమంగా చెరువు మట్టి తరలింపులు

**స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా మాకు సంబంధం లేదంటూ సమాధానం**





బోనకల్, జూన్ 08 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని మట్టి మాఫియా రైతులను అడ్డం పెట్టుకుని ఎక్కడపడితే అక్కడ చెరువులో గోతులు పెట్టేస్తున్నారు. మండలంలో పలు గ్రామాల్లో అక్రమార్కుల కనుసన్నల్లో ఈ అక్రమ తవ్వకాలు సాగుతున్నాయని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలం లోని కలకోట చెరువు అక్రమ తవ్వకందారులకు అడ్డాగా మారింది.మేం రైతులం, మా పొలాలలో వెరువ చేసుకోవడానికి మట్టి కావాలంటూ తవ్వకందారులు రైతుల ముసుగులో ఇరిగేషన్ డీఈ, ఆ చెరువు పరిధిలోనీ జేఈ లతో కుమ్మక్కు అయ్యి పర్మిషన్‌లు తెచూకున్నమని నమ్మిన్నా మట్టి దందా కొనసాగిస్తున్నారు.ఇదే విషయమై స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారు పట్టించుకున్న పాపాన లేదు. కనీసం చెరువు వైపు కన్నెత్తి కూడా చూడటం లేదనీ వారు మండిపడుతు,మట్టి మాఫియా అక్రమార్కులపై ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడం తో వారికి ఏ స్థాయి మేర ముడుపులు చెందుతున్నాయని మండల ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. అందుకనే వారు అంత దైర్యంగా రాత్రి పగలు తేడా లేకుండా సునాయాసంగా జెసిబి లతో మట్టిని తోడేస్తున్నారనీ అంటున్నారు.నిజంగా మట్టి అవసరం ఉన్న వాళ్లు పర్మిషన్ కోసం వచ్చారా లేక పర్మిషన్‌ను అడ్డం పెట్టుకుని అక్రమంగా మట్టి తవ్వకాల ద్వారా లక్షలు పోగుజేసుకునేందుకు వస్తున్నారా అనేది కనీసం ఆలోచన చేయకుండా క్షేత్ర స్థాయిలో తవ్వకం, ఎన్ని క్యూబిక్ మీటర్లు, ఎక్కడ తవ్వాలో కనీసం చెప్పకుండా పర్మిషన్‌లు ఇవ్వడంలోని అంతరార్థం ఇరిగేషన్ అధికారులకే తెలియాలి.ఈ వేసవిలో మండలంలో కలకోటతో పాటు మరి కొన్ని చెరువుల అక్రమ తవ్వకాలకు అధికారులే ఊతం ఇచ్చినట్టయ్యింది. అనుమతులు పొందిన వారిని సాకుగా చూపించి,రైతుల అవసరాలకు కాకుండా వ్యాపారులకు మట్టిని యథేచ్ఛగా తవ్వి గడచిన కొన్ని రోజుల నుంచి మట్టిని తరలిస్తున్నారు. డబ్బు రుచి మరిగిన అక్రమార్కులు అక్రమ తవ్వకాలకు అండగా నిలుస్తున్నారని, ఆయా గ్రామాల్లో ప్రజలు బహిరంగంగా చెబుతున్నారు.కలకోటలో కనీసం కలకోట గ్రామ పంచాయతీకి సైతం తెలియకుండా చక్రం తిప్పుతూ మట్టి తవ్వకాలు సాగిన్నా లక్షలు పోగుజేసుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.వీరికి ఇరిగేషన్ అధికారులు వత్తాసు పలుకుతూ గ్రామస్థులఫిర్యాదును, వార్త కథనాలను పట్టించుకోకుండా ఫిర్యాదుదారుల పేర్లు,ఫోన్ నెంబర్‌లు అక్రమార్కులకు ఇస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.చెరువును ఒక క్రమ పద్ధతిలో తవ్వాలని నిబంధనలు ఉన్నా తవ్వకందారులు ఎక్కడ మంచి మట్టి వస్తుంటే అక్కడ గోతులు పెట్టేస్తున్నారు. దీంతో భవిష్యత్‌లో చెరువుకు ఇబ్బందులు తప్పవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరికొంత మంది చెరువుని ఆనుకొని అనుమతులు లేకుండా కొత్త చెరువులను నిర్మిస్తూ పెద్ద పెద్ద పైపులను చెరువు మధ్యలోకి పెడుతున్నారు. సదరు వ్యక్తులు ఏటువంటి అనుమతుల లేకుండా చేపల పెంపకం కోసం చెరువు లను ఏర్పాటు చేస్తున్న అధికారులు కనీసం కన్నెత్తి చూడలేకుండా ఉన్నారని అంటున్నారు.ఇప్పటికైన అక్రమ తవ్వకాలు ఆపాలని గ్రామస్థులు, రైతులు కోరుతున్నారు.ఈ విషయం పై స్థానిక మండల అధికారికి వివరణ కోరగా మిషన్ అమృత్ పథకం కింద ఎంపిక కాబడిన పెద్దబీరవల్లి చెరువులో అక్రమ మట్టి తరలింపుపై ఎంపీడీవోకి తెలియజేయగా మాకు సంబంధం లేదంటూ ఉపాధి హామీ పని చేపించేందుకే మా బాధ్యత అని మట్టి తొలకాలతో మాకు సంబంధం లేదు ఏమైనా ఉంటే ఇరిగేషన్ వారిని అడిగి తెలుసుకోండి అంటూ తెలియ జేశారు.ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు, కలెక్టర్ స్పందించాలని గ్రామస్థులు, రైతులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు కళ్లు తెరచి.కలకోట చెరువు గర్భాన్ని కొల్లగొడుతున్న అక్రమార్కులు, తవ్వకాలు, తరలింపుపై విచారణ చేసి మట్టి తరలింపును నిలుపుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## యూనిట్లను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలి

**జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి**



మంచిర్యాల బ్యూరో, జూన్ 8,ప్రజాపాలన : దళితుబంధు పథకంలో అర్హత పొందిన లబ్ధిదారులు తాము పొందిన యూనిట్లను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి అంకిత్, జిల్లా అటవీ అధికారి శివాని డొంగ్రెతో కలిసి సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో విత్తనాలు, ఫెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్ షాపుల కొరకు 7 మంది, ఫిష్ పాండ్ కొరకు ఒక్కరు, పౌల్ట్రీ ఫార్మ్ ం ఆటో ట్రాలీ కొరకు ఒక్కరు, తయారీ-పరిశ్రమల రంగంలో సిమెంట్ బ్రిక్స్ కొరకు ఒక్కరు, పేపర్ ప్లేట్స్, గ్లాస్ తయారీ యూనిట్ , ఆటో కొరకు ఒక్కరు, సెంట్రిగ్ యూనిట్స్ కొరకు 3 మంది, రిటైల్ %ఢ% షాప్స్ రంగంలో మినీ సూపర్ బజార్, కిరాణా షాప్, హార్డ్వేర్ ఇతరత్రా వాటి కొరకు 13 మంది, సర్వీస్ , సప్లయి రంగంలో టెంట్ హౌజ్ , డి.టి.ఎస్. సౌండ్ సిస్టమ్ కొరకు 20 మంది, రవాణా రంగంలో గూడ్స్ వెహికల్స్ 1 ,మొబైల్ టిఫిన్ సెంటర్ కొరకు 7 మంది, ట్రాక్టర్ %ఢ% ట్రాలీ కొరకు 10 మంది, హార్వెస్టర్ కొరకు ఇద్దరు లబ్దిదారులతో కూడిన ఒక బృందం , ప్రయాణికుల రవాణా వాహనాల కొరకు 15 మంది లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్యామలాదేవి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం!



మధిర రూరల్ జూన్ 8 ప్రజా పాలన ప్రతినిధిపేద ఆర్యవైశ్యులకు అండగా ఉంటామని ఆర్య వైశ్య సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లపోతు ప్రసాదరావు పేర్కొన్నారు. బుధవారం మధిర లోని పేద ఆర్యవైశ్య చిరు వ్యాపారులకు ఆర్య వైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బ్యాంకు ద్వారా రుణాలు అందజేశారు. ఈ సందర్భంగా పల్లపోతు ప్రసాదరావు మాట్లాడుతూ భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి వాసవి చిరు వ్యాపారుల అధ్యక్షులు మిట్టపల్లి రవి, సెక్రటరీ కనికిచర్ల లక్ష్మణ నగేష్ మహిళా వ్యాపారుల సంఘం అధ్యక్షురాలు కనికచర్ల రజిని సహకారంతో ఆర్యవైశ్యులకు చిరు వ్యాపారం చేసుకొనుటకు తక్కువ వడ్డీతో బ్యాంకు ద్వారా రుణం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి పదిమంది ఒక గ్రూపుగా ఏర్పడితే 60 పైసలు వడ్డీతో 25 నెలలు రికవరీతో ఐదు లక్షల రూపాయల వరకు అంచలంచలుగా ఆర్థిక సహకారం అందజేస్తామని ఆయన తెలిపారు. రుణం తీసుకున్న చిరువ్యాపారులు సకాలంలో రుణం చెల్లిస్తే భవిష్యత్తులో పెద్ద స్థాయిలో రుణాలు అందిస్తామన్నారు. దీనిద్వారా చిరువ్యాపారులు వ్యాపార అభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. అధిక వడ్డీలు భారమవుతున్న ఈ రోజుల్లో స్వల్ప వడ్డీతో ఆర్య వైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రుణాలు జరుగుతుందన్నారు. పేద ఆర్యవైశ్య చిరు వ్యాపారులకు రుణాలు అందించినందుకు ఆర్యవైశ్య సంక్షేమ సంగం నిర్వాహకులను ఆర్యవైశ్య సంఘం నాయకులు ఇరుకుల్ల లక్ష్మీ నరసింహారావు వర్తక సంఘం అధ్యక్షులు వేముల తిరుపతిరావు దేవిశెట్టి రంగారావు ఇరుకుల్ల సురేష్ మిర్యాల కాశీ విశ్వేశ్వర రావు, డోకు పర్తి సత్యంబాబు యర్రా లక్ష్మణ్, చల్ల సత్యం వందనపు శ్రీనివాసరావు, పబ్బతి రమేష్ తదితరులు అభినందించారు.

## మరో బాదుడుకు రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఎయిర్ కండిషనర్ బస్సుల్లో 500 కిలోమీటర్ల వరకు రూ.10 నుంచి 170 రూపాయలు పెంచాలని ప్రతిపాదించింది. హైదరాబాద్ జంట నగరాల పరిధితో పాటు సబర్బన్ బస్సుల్లో అదనంగా ఎటువంటి ఛార్జీలను వసూలు చేయరాదని నిర్ణయించినట్టు ఆర్టీసీ ఉన్నతాధికారులు చెప్పారు. ఆర్టీసీని పరిరక్షించాలంటే ప్రయాణికుల భారం వేయకతప్పదని ఆ సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్దన్ చెప్పారు. తక్కువ దూరం ప్రయాణించే వారిపై భారం పడకుండా ఛార్జీలను నిర్ణయించామని డీజిల్ సెస్ పెంచడం అనివార్యంగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## హజ్ యాత్రకు అన్ని ఏర్పాట్లు.. ఈనెల 20 నుంచి ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

3,500 మంది హజ్ యాత్రకు వెళ్తున్నారని తెలిపారు.వారంతా జులై 28వ తేదీ నుంచి ఆగస్టు 6వ తేదీల మధ్య తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారని ఆయన వెల్లడించారు. హజ్‌యాత్రకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి కొప్పుల ఆదేశించారు. హోంమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ గొప్ప సెక్యూలర్ నాయకుడని, మైనారిటీలు ఎలాంటి అభద్రతకు గురికాకుండా ప్రశాంతంగా జీవిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో హజ్ కమిటీ చైర్మన్ సలీం, ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ చైర్మన్ షేక్ గౌడ్, మైనారిటీ, పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్న ఛాయాచిత్రాలు

**మధిర సిఐ మురళి పని విధానాన్ని మెచ్చుకుంటున్న అధికారులు ప్రజలు**



మధిర జూన్ 8 ప్రజా పాలన ప్రతినిధి ప్రజలకు సమాచారం స్పష్టంగా అర్థం కావాలంటే మాటలు కంటే ఛాయాచిత్రం ద్వారా సులభంగా తొందరగా అర్థం అవుతుంది. దీన్ని గ్రహించిన పోలీస్ శాఖ గతంలోనే కళాజాతను ఏర్పాటు చేసి మూఢ నమ్మకాలను (చేతబడి) నమ్మొద్దని ప్రజల్లో చైతన్యాన్ని తీసుకు వచ్చారు. దీనిని స్ఫూర్తిగా తీసుకున్న మధిర సిఐ వద్దేపల్లి మురళి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మధిర పోలీస్ సర్కిల్ కార్యాలయం గోడలపై పోలీస్ శాఖ ప్రజలకు అందించే సేవలతో పాటు చట్టాల గురించి ఏర్పాటు చేసిన ఛాయాచిత్రాలు ప్రజల్లో ఆలోచన రేకెత్తిస్తున్నాయి. ప్రజలకు పోలీస్ శాఖ నిరంతరం రక్షణ కల్పిస్తుంది. ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు ఏం చేయాలి అనే విషయాన్ని ఛాయాచిత్రం ద్వారా మధిర సిఐ ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తున్నారు. దీనిలో భాగంగానే ముందుగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల త్యాగాలను గుర్తు చేస్తూ ఏర్పాటుచేసిన పోలీస్ అమరవీరుల స్తూపం యొక్క చిత్రపటం ప్రజల్లో ఆసక్తితో కూడిన ఆలోచన కలిగించే విధంగా ఉన్నాయి. అదేవిధంగా ఆపదలో ఉన్నవారు 100కి ఫోన్ చేస్తే తక్షణమే పోలీసులు వచ్చి వారిని కాపాడతారని చెప్పే చిత్రపటం సైతం ఏర్పాటు చేశారు. మహిళలను వేధింపులకు గురిచేస్తే షీ టీమ్ని సంప్రదించాలని చెప్పే చిత్రపటాన్ని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అని చెప్పే చిత్రపటాలను ఏర్పాటు చేసి ప్రజలకు చట్టాల గురించి ఛాయా చిత్రాల ద్వారా వివరించారు. సర్కిల్ కార్యాలయం గోడలపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్రాల గురించి మధిర సిఐ వద్దేపల్లి మురళిని ఆంధ్రప్రభ కదిలించ గా ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ ఆదేశాల మేరకు వైరా ఏసిపి సాధన రష్మి సూచనల మేరకు చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసమే గోడలపై ఛాయాచిత్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మధిర సర్కిల్ పరిధిలో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను పగడ్బందీగా అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

## అంగన్వాడీ కేంద్రాలను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగ పరుచుకోవాలి: సిడిపఓ కమల ప్రియ



బోనకల్, జూన్ 8 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని బోనకల్ అడిషనల్ సిడిపిఓ కమల ప్రియ అన్నారు. బుధవారం ముష్టికుంట్ల గ్రామంలో ఒకటో సెక్టార్ అంగన్వాడీ కేంద్రంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సి డి పి ఓ కమల ప్రియ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు దాటిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో నిరంతరం పర్యవేక్షణ తో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా అంగన్ వాడి కేంద్రాలు పని చేస్తున్నాయని అన్నారు. కేంద్రాలలో ఇక నుండి నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ ప్రారంభించామని తెలిపారు. చక్కటి విద్యతోపాటు మంచి పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి జాన్సి, సూపర్వైజర్ రమాదేవి, హెల్త్ సూపర్వైజర్ స్వర్ణ మాత, గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు, షేక్ హుస్సేన్, వార్డ్ మెంబర్ ఉష, ఆరోగ్యలక్ష్మి కమిటీ సభ్యులు, తల్లులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కృష్ణా జలాలపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం..

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న విషయం తెలిసిందే. మూడో ఆర్ఎంసీ సమావేశంలో ఉమ్మడి ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లో జల విద్యుదుత్పత్తిపై విధి విధానాలు, నీటి నిల్వ, నీటి విడుదల ప్రక్రియ, వరద జలాల మళ్లింపుపై తెలంగాణ అభిప్రాయాలను కృష్ణా బోర్డు విననుంది. మూడో దఫా సమావేశానికి కూడా తెలంగాణ గైర్హాజరైతే కేంద్ర జలశక్తి శాఖ ఆదేశాల మేరకు బచావత్ ట్రిబ్యునల్, సీడబ్ల్యూసీ రూల్ కర్వ్ ముసాయిదా ఆధారంగా తుది నిర్ణయం తీసుకుంటామని బోర్డు వర్గాలు వెల్లడించాయి.శ్రీశైలం, నాగార్జున సాగర్‌లో తాగు, సాగునీటికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఏపీ వాదిస్తుండగా%ూ% శ్రీశైలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అని, పూర్తిగా విద్యుదుత్పత్తి కోసమే ఆ ప్రాజెక్టును నిర్మించారని తెలంగాణ వాదిస్తోంది. విద్యుదుత్పత్తికి అనువైన పరిస్థితులు ఉంటే శ్రీశైలం నుంచి విద్యుదుత్పత్తి చేస్తామని స్పష్టం చేస్తోంది. ఇక సాగర్ నుంచి సాగుకు నీరు విడుదల చేసినప్పుడే విద్యుదుత్పత్తి చేయాలన్న ఏపీ వాదనను తెలంగాణ వ్యతిరేకిస్తోంది. బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులు కాకుండా%ూ% కృష్ణా జలాల్లో 50:50 నిష్పత్తిలో ఏపీ, తెలంగాణ మధ్య నీటి కేటాయింపులు జరపాలని తెలంగాణ వాదిస్తోంది. ఉమ్మడి ఏపీ నుంచి తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడినందున మరోసారి నీటి కేటాయింపులను పున: సమీక్షించాలని, ఆ క్రమంలో అంతరాష్ట్ర నదీ జలాల వివాద పరిష్కార చట్టం-1956లోని సెక్షన్ 3 మేరకు కొత్త ట్రిబ్యునల్ వేయడం, లేదా ఉన్న ట్రిబ్యునల్‌కు నీటి కేటాయింపులను పున: సమీక్షించి కొత్త కేటాయింపులు జరిపే విధంగా ఆదేశించాలని తెలంగాణ స్పష్టం చేస్తోంది. ఇదే అంశంపై ఏపీ, తెలంగాణ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర జలశక్తి శాఖకు తెలంగాణ సాగునీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్ మంగళవారం లేఖ రాశారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఈ నెల 16న జరిగే ఆర్ఎంసీ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.

## త్వరలో 10 ప్రాజెక్టులకు టెండర్లు..

(మొదటి పేజీ తరువాయి)

రీజినల్ రింగ్‌రోడ్డు (ఆర్ఆర్ఆర్) సంగారెడ్డి- నర్సాపూర్-తూప్రాన్-చౌటుప్పల్(ఉత్తర భాగం)ను 158 కి.మీ.ను రూ.11590 కోట్లతో నిర్మిస్తున్నారు. ఈప్రాజెక్టు భూసేకరణకు కేంద్రం రెండు గెజిట్‌లను ఇప్పటికే విడుదల చేసింది. వీటితోపాటు ఈఏడాది చేపట్టనున్న ఏడు ప్రాజెక్టులలో తొండపల్లి-కొత్తూరు 12కి.మీ., కాలకల్లు-గుండ్లపోచంపల్లి 17 కి.మీ. ప్రాజెక్టులను గత నెల 29 కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ శంషాబాద్‌లో శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. కరీంనగర్-వరంగల్ హైవేలకు టెండర్లను ఇప్పటికే ఆహ్వానించారు. మిగిలిన మరో 6 ప్రాజెక్టులకు భూసేకరణ పూర్తయినట్లు అధికారిక వర్గాల ద్వారా తెలిసింది. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు, నాగపూర్-విజయవాడ ప్రాజెక్టులో భాగంగా మంచిర్యాల నుంచి వరంగల్, ఖమ్మం మీదుగా విజ యవాడ వరకు ప్రాజెక్టుకు త్వరలో టెండర్లు పిలవను న్నారు. పది ప్రాజెక్టుల్లో ఏడు ప్రాజెక్టులకు భూసేకరణ పూర్తిఅయ్యింది.

**10 ప్రాజెక్టులు ఇవే**

రూ.2146.86 కోట్లతో 68 కి.మీ. కరీంనగర్-వరంగల్ ఎన్‌హెచ్ 563 రహదారి. రూ.541,60 కోట్లతో 12 కి.మీ. తొండపల్లి-కొత్తూరు ఎన్‌హెచ్44. రూ.955.50 కోట్లతో 17 కి.మీ.కాల కల్లు-గుండ్లపోచంపల్లి ఎన్‌హెచ్44. రూ.1900 కోట్లతో 59 కి.మీ. జగిత్యాల-కరీంనగర్ ఎన్‌హెచ్ 563. రూ.1375 కోట్లతో 44కి.మీ డియోసుగుఉ-జడ్చర్ల ప్యాకేజ్1 ఎన్‌హెచ్ 167. మరికల్-జడ్చర్ల ప్యాకేజ్2 46కి.మీ. రూ.1112 కోట్లు ఎన్‌హెచ్ 167. రూ.2795 కోట్లతో మంచిర్యాల-వరంగల్ 112 కి.మీ. ఎన్‌హెచ్163జి. రూ.3111 కోట్లతో ఖమ్మం-ఏపీ బార్డర్ 90 కి.మీ. ఎన్‌హెచ్ 163జి. రూ.11590 కోట్లతో ఆర్ఆర్ఆర్ 158 కి.మీ ఎన్‌హెచ్ 161ఏ.

**పెరగనున్న వాణిజ్యం**

రాష్ట్రంలో హైవేల నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే వాణిజ్యం పెరగనుంది. జాతీయ రహదారులకు అనుసంధానంగా లాజిస్టిక్ పార్కులను నిర్మిస్తే అభివృద్ధి ఊపందు కుంటుంది. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, మంచిర్యాల తదితర జాతీయ రహ దారులకు ఆనుకుని పట్టణాలు ఉ ండడంతో జాతీయ రహదా రులను అభివృద్ధి చేస్తే వాణిజ్యం పెరగ నుండడంతో ఈక్రమం లోనే జాతీయ రహదారు లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిసారిస్తున్నాయి.గతంలో ఎన్నడూ లేనంతగా గత ఏడేళ్లలో దేశంలో 4252 కి.మీ. జాతీయ రహదారులను కేంద్రం నిర్మించింది. ఈక్రమంలోనే జాతీయ రహదారుల నిర్మాణానికి రూ.28,614 కోట్ల నిధులతో పనులు చేపడుతున్నది. ఇంతేకాకుండా దీర్ఘకాలిక లక్ష్యాలను కూడా కేంద్రం పెట్టుకొని ముందుకుపోతున్నది. ఇందులో భాగంగానే వచ్చే 5ఏళ్ల(2026-27)వరకు 4252 కి.మీ. నుంచి 5600 కి.మీ.లకు పెంచాలని భావిస్తోంది. అలాగే దేశ వ్యాప్తంగా 22 ఎక్స్‌ప్రెస్ హైవేలను సైతం ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది

## కొత్త కెప్టెన్ గా హర్మన్ ప్రీత్ కౌర్

(మొదటి పేజీ తరువాయి)

భారత టీ20 జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన ( వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, యాస్తిక భాటియా , ఎస్.మేఘన, దీప్తి శర్మ, పూనమ్ యాదవ్, రాజేశ్వరి గయక్వాడ్, సిమ్రాన్ బహదూర్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), పూజనా వస్త్రాకర్ సింగ్, రేణుకా సింగ్, జెమిమా రోడ్రిగ్స్, రాధా యాదవ్.భారత వన్డే జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన ( వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, యాస్తికా భాటియా (వికెట్), ఎస్ మేఘన, దీప్తి శర్మ, పూనమ్ యాదవ్, రాజేశ్వరి గయాక్వాడ్, సిమ్రాన్ బహదూర్, రిచా ఘోష్ (వికె), పూజానా వస్త్రాకర్, మేఘనా వస్త్రాకర్ సింగ్, రేణుకా సింగ్, తానియా భాటియా (వికెట్ కీపర్), హర్లీన్ డియోల్.

# నగర మరుగు దొడ్ల పరిశుభ్రత, నిర్వహణను పరిశీలించిన

# అన్ని రకాల వసతి సౌకర్యాలతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్వాహణ

## మేయర్ సునిల్ రావు, కమీషనర్ సేవా ఇస్లావత్



కరీంనగర్ జూన్ 8 ప్రజాపాలన ప్రతినిధి:నగరపాలక సంస్థ ద్వారా పురుషులు, మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రజా మరుగు దొడ్లలో పరిశుభ్రత పాటిస్తున్నామని నగర మేయర్ యాదగిరి సునిల్ రావు తెలిపారు. 4 వ విడుత పట్టణ ప్రగతి కార్యక్రమంలో బుదవారం 6 వ రోజు నగర మేయర్ యాదగిరి సునిల్ రావు, కమీషనర్ సేవా ఇస్లావత్ నగరపాలక సంస్థ అధికారులతో కలిసి నగర వ్యాప్తంగా అధునాత పద్దతిలో నిర్మాణం చేసిన ప్రజా మరుగు దొడ్ల సందర్శించి తనిఖీ చేశారు. నగరపాలక సంస్థ లోని పబ్లిక్ టాయిలెట్ తో పాటు అంభేద్కర్ స్టేడియం, కలెక్టరెట్, గీతా భవన్, సర్కస్ గ్రౌండ్ పార్కు, ఐబీ గెస్ట్ హౌజ్, మంచిర్యాల చౌరస్తా, ఎస్ ఆర్ ఆర్ కళాశాల వాటర్ ట్యాంక్, మల్కపూర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మరుగు దొడ్లను తనిఖీ చేసి పరిశీలించారు. మరుగు దొడ్లలో నిర్వహాకులు పాటిస్తున్న పరిశుభ్రత, వినియోగ దారుల కల్పిస్తున్న సౌకర్యాలను తనిఖీ చేశారు. మహిళ మరుగు దొడ్లలో ఏర్పాటు చేసిన సానిటరీ నాప్కిన్ బర్నింగ్ యంత్రాల పని తీరును పరిశీలించారు. అంతే కాకుండ పలు మరుగు దొడ్లలో నిర్వహాకులు ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఫోన్ పే, గూగుల్ ఫే సౌకర్యంను కూడ పరిశీలించారు. అంతే కాకుండ ఎస్ ఆర్ ఆర్ కళాశాల వద్ద ఉన్న చైతన్య పురి మార్కెట్ ను సందర్శించి పరిశీలించారు. స్థానికంగా నూతనంగా నిర్మాణం చేస్తున్న మరుగు దొడ్ల పనులను తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా మేయర్ సునిల్ రావు మాట్లాడుతూ... నగర వ్యాప్తంగా దాదాపు 1.50 కోట్ల పట్టణ ప్రగతి నిధులు మరియు స్మార్ట్ సిటీ నిధులతో నిర్మాణం చేసిన ప్రజ్ఞా మరుగు దొడ్లలో మహిళలు, పురుషుల కోసం అన్ని వసతి సౌకర్యాలు కల్పించి... ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా మరుగు దొడ్ల నిర్వాహన చేస్తున్నామన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో మరుగు దొడ్లను సందర్శించి వసతి సౌకర్యాలు, పరిశుభ్రతను తనిఖీ చేశామన్నారు. పరిశుభ్రత, కల్పించే సౌకర్యాల పట్ల టాయిలెట్స్ నిర్వహాకులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రతి మరుగు దొడ్డిలో ప్రజలకు కావల్సిన నీటి సౌకర్యం, హైండ్ వాష్ సౌకర్యం, నాప్కిన్ సౌకర్యం, మహిళలకు సానిటరీ నాప్కిన్ సౌకర్యం, నాప్కిన్స్ బర్నింగ్ యంత్రం సౌకర్యాలతో పాటు ఫోన్ పే, గూగుల్ పే సౌకర్యాలను కల్పించడం దరిగిందన్నారు. ప్రతి మరుగు దొడ్డిలో ఎలాంటి దుర్వాసన రాకుండ పరిశుభ్రతను పాటించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం నగర వ్యాప్తంగా ప్రతి వెయ్యి మంది జనాభాకు అనుగుణంగా ఒక మరుగు దొడ్డి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంలో నగరంలో అత్యాధునిక టెక్నాలజీతో పరిశుభ్రమైన మరుగు దొడ్లను నిర్మించి వాడుకలోకి తెచ్చామన్నారు. వీటితో పాటు పబ్లిక్ సమావేశాలు, ఫంక్షన్లు, ఇతర జనసందోహంతో కార్యక్రమాలు జరిగే చోట మహిళలకు ఇబ్బంది కలగకుండ ప్రత్యేకంగా ఒక బస్సును టాయిలెట్స్ గా మార్చి మహిళలకు సౌకర్యం కూడ కల్పిస్తున్నామన్నారు. స్మార్ట్ సిటీ నగరంలో ప్రజల కోసంం స్మార్ట్ టాయిలెట్స్ ను ఏర్పాటు చేశామన్నారు. అంతే కాకుండ నగరంలో ప్రజల రిక్వైర్ మెంట్ ప్రకారం ఎక్కడ టాయిలెట్ అవసరం ఉన్న అక్కడ నగరపాలక సంస్థ ద్వారా మరుగు దొడ్ల ను నిర్మాణం చేసేందుకు నగరపాలక సంస్థ సిద్దంగా ఉందన్నారు. నగరపాలక సంస్థ ద్వారా ప్రతి టాయిలెట్ ను అధికారుల పర్యవేక్షణలో ఎజెన్సీ వారిచే వాటి నిర్వాహన చేయడం జరుగుతుంది. ప్రతి రోజు నగరపాలక సంస్థ అధికారులు పబ్లిక్ టాయిలెట్ ను పరిశుభ్రత విషయంలో విజిట్ చేసి తనిఖీ చేయడం జరుగుతుంది కాబట్టి నగరంలో ఉన్న మరుగు దొడ్లను పరిశుభ్రత కలిగి ఉన్నాయన్నారు. ప్రతి మరుగు దొడ్డిలో రోజు 300 మంది వినియోగించుకునేలా సౌకర్యాలు కల్పించామన్నారు. నగర వ్యాప్తంగా జన సంచారం ఉన్న లోకేషన్లు గుర్తించి ప్రజలకు మరుగు దొడ్ల సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అంతే కాకుండ నగరంలో మరో రెండు మరుగు దొడ్లను కూడ నూతనంగా నిర్మాణం చేయడం జరుగుతుందని అందులో రాంనగర్ ఫిష్ మార్కెట్ సమీపంలో ఒక టాయివెట్ పనులు పూర్తై ప్రారంభంకు సిద్దంగా ఉందన్నారు. నగరంలో ఉన్న టాయిలెట్స్ అన్నిటినీ మా నగరపావక సిబ్బంది పరిశుభ్రంగా ఉంచడం జరుగుతుంది... నగరపాలక సంస్థ తరుపున సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నగరంలో పరిశుభ్రమైన రోడ్లు, డ్రైనేజాలతో పాటు మరుగు దొడ్లను కూడ పరిశుభ్రంగా ఉంచి ప్రజలు వాటిని వినియోగించేలా చర్యలు తీస్కుంటామన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల విజ్ఞప్తుల మేరకు అవసరం ఉన్న చోట మరుగు దొడ్లను నిర్మాణం చేస్తామన్నారు. వీక్లీ మార్కెట్ వద్ద కూడ నిర్మాణం చేసేందుకు టెక్నికల్ సాంక్షన్ ఇవ్వడం జరిగిందని... త్వరలోనే పనులు ప్రారంబించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. నగరం వ్యాప్తంగా ఉన్న అన్ని మరుగు దొడ్ల పై నగరపాలక సంస్థ పర్యవేక్షనలో పరిశుభ్ర వైన నిర్వహణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ నాగమల్లేశ్వర్ రావు, ఈఈ కిష్టప్ప, మహేంధర్, సానిటేషన్ సూపర్ వైజర్ రాజమనోహార్, ఎన్విరాల్ మెంట్ ఇంజనీర్ స్వామీ, ఎస్సైలు మహెంధర్, వెంకన్న, గట్టు శ్రీనివాస్, మెప్మా టీఎంసీ అనిత, సీవోలు సునిత, పద్మ, దీవ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతి లో శ్రమదానం: సర్పంచ్ మెతుకు స్వరూప స్వామి



వెల్గటూర్, జూన్ 08 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలం గోడిశలపెట గ్రామంలో పల్లె ప్రగతి లో భాగంగా ప్రభుత్వ పాఠశాల వద్ద సర్పంచ్ మెతుకు స్వరూప స్వామి ఆధ్వర్యంలో బుధవారం శ్రమదానం నిర్వహించారు. పాఠశాల వద్ద పిచ్చి మొక్కలను తొలగించి చెన్నకేశవ స్వామి దేవాలయం వరకు రహదారికి ఇరువైపులా జె.సి.బి సహాయంతో చెట్లను తొలగించి, గుంతలను పూడిచారు. మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు కవిత దేవేందర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలతో కలిసి శ్రమదానం నిర్వహించారు. విద్యా కమిటీ చైర్మన్ శంకరయ్య, పాలకవర్గ సభ్యులు, సొసైటీ నెంబర్ రాజేందర్, అంగన్ వాడీ ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, మహిళ సంఘ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు-మేకలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్



జగిత్యాల, జూన్ 08 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ జగిత్యాల జిల్లా వారి అధ్వర్యంలో జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట గ్రామంలో గొర్రెలు – మేకలలో ఉచిత నట్టల నివారణ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ , జెడ్పీ చైర్మన్ దావ వసంతసురేష్ పాల్గొన్నారు. అనంతరం 1కోటి 75లక్షలతో నిర్మాణంలో ఉన్న చెక్ డ్యాం నిర్మాణ పనులను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, సర్పంచ్ తిరుపతి, ఎంపీటీసీ సురేందర్ రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు బాల ముకుందం, రైతు బంధు సమితి సభ్యులు రాజిరెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా.నరేష్ , ఏసీ కార్పొరేషన్ ఈడి లక్ష్మీనారాయణ, వెటర్నరీ డాక్టర్ ప్రియాంక మరియు ఇతర ఆధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షాకాలం తస్మాత్ జాగ్రత్త



కరీంనగర్ జూన్ 8 ప్రజాపాలన ప్రతినిధి :వర్షాకాలం మొదలైందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులు తమ వార్డులలో మురికినీరు జమ కాకుండా, ముందస్తు జాగ్రత్తలు ప్రభుత్వ వైద్యరాలు కోడం వనిత పిలుపు నిచ్చారు. గ్రామాల్లో ఆయా వీదులలో నీటిని నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించి వ్యాదులకు దూరంగా ఉండాలన్నారు. తగు జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధులు ప్రబలకుండా ఉంటుందని వైద్యురాలు కోరారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం లోని కొండపలకల గ్రామంలో బుధవారం నిర్వహించిన పల్లె ప్రగతి లో భాగంగా ప్రత్యేక అధికారి మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలని, చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని ఆమె తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు రక్తపోటు, చక్కెర వ్యాధి, చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల తో పాటు కోవిడ్ వాక్సినేషన్, కార్బో వ్యాక్సినేషన్ టీకా మందులను వైద్య సిబ్బందికి వేయించారు. వైద్య శిబిరానికి హాజరైన వ్యాధి గ్రస్తులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి వైద్య నిపుణులు వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి తగు మందులు అందజేశారు. ల్యాబ్ టెక్నీషియన్ జ్వర పీడితుల రక్తనమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణ కోసం ల్యాబ్ కు తరలించారు. ఈ వైద్య శిబిరానికి మానకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు కోడం వినత , డాక్టర్ అలేఖ్య , సూపర్వైజర్లు కిషోర్, రాజు , సరోజన , గ్రామ కార్యదర్శి హనీఫొద్దీన్ , కారోబార్ మల్లయ్య , ఏఎన్ఎయం లు నాయిని సంజీవ, అన్నపూర్ణ, ఆశా వర్కర్లు సరోజన, సుజాత స్వాతి, లావణ్య, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని రంగాల అభివృద్ధి దిశగా రుణ సదుపాయం

## జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, జూన్ 8, ప్రజాపాలన : జిల్లాలో అన్ని రంగాల అభివృద్ధి కొరకు ప్రభుత్వ నిబంధనల మేరకు రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. 75 సంవత్సరాల ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఎఫ్.సి.ఎ. ఫంక్షన్హాల్లో లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ హవేలిరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఖాతా దారులు చేరువ కార్యక్రమంలో పాల్గొని బ్యాంకర్స్ స్టాల్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం బ్యాంకుల ద్వారా ఆర్థిక చేయూత అందిస్తూ స్వయం సహాయక సంఘాలకు, వ్యాపార అభివృద్ధికి వివిధ రకాలుగా రుణ సదుపాయం కల్పిస్తుందని తెలిపారు. వ్యాపార అభివృద్ధిపై దృష్టి సారించి రుణ సౌకర్యం పొందడం ద్వారా వివిధ రకాలైన యూనిట్లను నెలకొల్పి ఉత్పత్తుల ఉత్పాదకతను పెంపొందించుకోవాలని తెలిపారు. పి.ఎం. ఎస్.బి.వై. పథకం క్రింద సంవత్సరానికి 20 రూపాయలతో ప్రమాద భీమా 2 లక్షల రూపాయలు, పి.ఎం.జె.జె.బి.వై. పథకం క్రింద సంవత్సరానికి 436 రూపాయలతో 2 లక్షల ప్రమాద, సహజ మరణానికి భీమా అవకాశం ఉంటుందని, జిల్లాలోని ప్రజలందరు ఈ పథకాలతో పాటు ఎ.పి.వై., సామాజిక భద్రత పథకాలలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల బృందాలకు గత సంవత్సర లక్ష్యాలను 108 శాతంతో అధిగమించడం జరిగిందని తెలిపారు. బ్యాంకు సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామాలలో బి.సి.ఎన్. / సి.ఎస్.పి.ఎన్. సేవలు ఉంటాయని, తీసుకున్న రుణాలను క్రమం తప్పకుండా తిరిగి చెల్లించడం ద్వారా బ్యాంకుల ఎన్.పి.ఎ. తగ్గుదలతో మరింతగా రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు వస్తున్నాయని తెలిపారు. అనంతరం స్వయం సహాయక సంఘాలకు 15కోట్ల రూపాయల విలువ గల చెక్కులు, వ్యవసాయ, ఇతర రంగాలకు 8 కోట్ల రూపాయల విలువ గల చెక్కులను అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 50 మంది బ్యాంక్ సిబ్బందికి అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆర్.ఎం. చంద్రశేఖర్రెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ సాగర్రావు, మూర్తి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బి.ఎం. మహిపాల్, ఐ.సి.ఐ.సి.ఐ. మేనేజర్ రాజిరెడ్డి, వివిధ బ్యాంకుల అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-
13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-
14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-
15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 09, జూన్ 2022

# అశాంతి అంచున ఆర్థికం!

ప్రస్తుతం మనం 'జనాభా లాభం' (డెమోగ్రాఫిక్ డివిడెండ్– ఒక దేశంలో పని చేసే వయసున్న జనాభా పెరగడం వల్ల జరిగే ఆర్థిక వృద్ధి) ప్రయోజనాలను పొందుతున్నాం. ఆహారోత్పత్తిలో సమృద్ధి, వైద్య విజ్ఞాన శాస్త్రాలలో పురోగతి ఫలితంగా ప్రజల సగటు జీవిత కాలం గణనీయంగా పెరిగింది. తత్ఫలితంగా 12 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసు గల వారు ఏటా భారీ సంఖ్యలో కార్మిక విపణిలోకి ప్రవేశిస్తున్నారు. స్థూల దేశియోత్పత్తి (జీడీపీ)లో 1 శాతం పెరుగుదల ఉద్యోగితలో 0.2 శాతం పెరుగుదలకు దారి తీస్తుందని అపీ జే స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అధ్యయనం ఒకటి అంచనా వేసింది. ప్రపంచ స్థాయిలో జీడీపీ 1 శాతం పెరుగుదల ఉద్యోగాల సృష్టిలో 0.3 శాతం పెరుగుదలకు దారి తీస్తుందని మరో అధ్యయనం నిర్ధారించింది. మనం శీఘ్రగతిన 10 శాతం వృద్ధి రేటును సాధించినప్పటికీ ఉద్యోగితలో పెరుగుదల కేవలం 2 శాతం మాత్రమే ఉంటుంది. కార్మిక విపణిలోకి ప్రవేశిస్తున్న యువజనులు అందరికీ ఉద్యోగావకాశాలు కల్పించడం ఈ పరిమిత అభివృద్ధితో అసాధ్యం. 2022–23 ఆర్థిక సంవత్సర కేంద్ర బడ్జెట్‌లో మూలధన వ్యయాలను గణనీయంగా పెంచారు. ఇవి సంపూర్ణంగా స్వాగతించాల్సిన కేటాయింపులు. అయితే మన యువజనులకు అవసరమైన ఉద్యోగాలు అన్నిటినీ సృష్టించడానికి ఈ సానుకూల చర్య దోహదం చేయదు. ఈ పరిస్థితులలో కొత్త ఉద్యోగాలను సమృద్ధిగా సృష్టించేందుకు నిర్దిష్ట చర్యలు చేపట్టవలసివుంది. వస్తూత్పత్తి, మేధోరంగ ఉద్యోగాల నిర్వహణకు రోబో, కృత్రిమ మేధ సాంకేతికతల వినియోగం అంతకంతకూ ఇతోధికమవుతున్నప్పటికీ మన యువజనులకు అధునాతన ఉద్యోగ నైపుణ్యాలను సంపూర్ణ స్థాయిలో సమకూర్చాలి. ఉదాహరణకు విద్యాబోధన విషయంలో విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర ప్రత్యక్ష సంబంధాలు తప్పనిసరి. అలాగే ఆరోగ్యభద్రత విషయంలో రోగులు, డాక్టర్ల మధ్య కూడా అటువంటిది అనివార్యం. పర్యాటకరంగం విలసిల్లాలంటే హోటళ్ల నిర్వాహకులు, పర్యాటకుల మధ్య పరస్పర ప్రత్యక్ష సంబంధాలకు అమిత ప్రాధాన్యముంది. రోబోలు, కృత్రిమమేధ మూలంగా విద్యా, వైద్య, పర్యాటక రంగాలలో సంప్రదాయ ఉద్యోగాలు అంతరించిపోయే ప్రమాదం లేదు. సమస్యేమిటంటే సదరు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను సమకూర్చుకునేందుకు చాలా ప్రయత్నం చేయవలసి ఉంది. అయితే మన యువజనులు ప్రభుత్వోద్యోగాలు పొందేందుకే అధిక ప్రాధాన్యమిస్తున్నారు! కారణమేమిటి? ప్రభుత్వోద్యోగాలు పొందినవారు మంచి సంపాదనపరులు కావడాన్ని వారు గమనిస్తున్నారు. ప్రభుత్వేతర ఉద్యోగాలలోని వారికి ఆదాయం అంతగా లేకపోవడమనేది కూడా వారిని ప్రభుత్వోద్యోగాల వైపే మొగ్గు చూపేలా చేస్తోంది. ఈ కారణంగా విద్యా, ఆరోగ్య భద్రతా, పర్యాటక రంగాల ఉద్యోగాలకు సంబంధించిన నైపుణ్యాలను సంతరించుకునేందుకు వారు పెద్దగా శ్రద్ధ చూపడం లేదు. ఉత్పత్తి కార్యకలాపాలలో కార్మికులను భారీ సంఖ్యలో నియమించుకునేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం. ఇది ప్రభుత్వం చేపట్టవలసిన రెండో చర్య. ఒక నిర్దిష్ట పనిని కార్మికులచేత చేయించుకోవాలో లేక యంత్రాలచేత చేయించుకోవాలో పారిశ్రామికవేత్తలు నిర్ణయించుకోవల్సివుంది. ఉదాహరణకు సరుకుల రవాణా ట్రక్కులను లోడ్ చేయడమనేది యంత్రాలతో చేయించాలా లేక కార్మికులతో చేయించడమా? అనే విషయాన్ని తీసుకుందాం. సమర్థంగా, త్వరితగతిన పని పూర్తిచేసే కార్మికులు, అందునా తక్కువ కూలీకి లభ్యమైతే వారితో చేయించుకోవడం లాభదాయకమని పారిశ్రామికవేత్తలు భావిస్తారు. అయితే మన దేశంలో సంఘటిత కార్మికులకు కార్మిక చట్టాలు అనేక రక్షణలు కల్పిస్తున్నాయి. దీంతో వారిని సమర్థంగా పని చేయించుకోలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మరో సమస్య కూడా ఉంది. కార్మిక సంఘాలు ఉత్పత్తి ప్రక్రియలకు తీవ్ర అవరోధాలు సృష్టిస్తున్నాయి. ఈ కారణంగా పారిశ్రామికవేత్తలు కార్మికుల కంటే యంత్రాలనే ఎక్కువగా ఉపయోగించుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. మార్గాంతరమేమిటి? కార్మిక చట్టాలను సరళీకరించడమే. ఒక యజమాని నిర్భయంగా గణనీయమైన సంఖ్యలో కార్మికులను నియమించుకోగల పరిస్థితిని కల్పించడం. అప్పుడు మాత్రమే పారిశ్రామికవేత్తలు మరిన్ని ఉద్యోగాలను సృష్టించగలుగుతారు. యంత్రాలను తక్కువగాను, కార్మికులను ఎక్కువగాను ఉపయోగించుకునే చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మరింతగా పన్ను మినహాయింపు కల్పించాలి. ఇది ప్రభుత్వం చేపట్టవలసిన మూడో చర్య. ఇక్కడ సమస్యేమిటంటే వస్తుసేవల పన్ను (జీఎస్టీ) వ్యవస్థలో అన్ని పరిశ్రమలకు ఒకే పన్ను రేటు ఉండడం. చిన్న పరిశ్రమలు పెద్ద పరిశ్రమలతో పోటీ పడలేవు. చిన్న పరిశ్రమల మార్కెట్లు అన్నీ అంతకంతకూ కార్పొరేట్ కంపెనీలకు బదిలీ అవుతున్నాయి. మరి ఉత్పత్తి కార్యకలాపాలలో రోబోలు, స్వయం చాలక యంత్రాలు, కృత్రిమ మేధను ఉపయోగించుకునేవి కార్పొరేట్ కంపెనీలే కాదూ? దీనివల్ల ఉద్యోగాల సృష్టిలో పెరుగుదల అసాధ్యమవుతుంది. తత్కారణంగానే మన స్థూల దేశియోత్పత్తిలో 1 శాతం పెరుగుదల ఉద్యోగితలో 0.2 శాతం పెరుగుదలకు మాత్రమే కారణమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ వృద్ధి (0.3 శాతం) మన దేశంలో కంటే అధికంగా ఉందనే వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని చిన్న పరిశ్రమలకు, పెద్ద పరిశ్రమలకు రెండు వేర్వేరు జీఎస్టీ రేట్లను ప్రవేశపెట్టవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కెనడా, అమెరికాలలో అనేక జీఎస్టీ రేట్లు అమలులో ఉన్నాయి. అయినప్పటికీ వివిధ వస్తువులను ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి ఎటువంటి ఆటంకాలు, అవరోధాలు లేకుండా రవాణా చేయడం సాధ్యమవుతుంది. చిన్న పరిశ్రమలకు పన్ను రేటును తక్కువ స్థాయిలో నిర్ణయిస్తే అపుడు అవి పెద్ద పరిశ్రమలతో సమర్థంగా పోటీపడగలుగుతాయి. మరిన్ని ఉద్యోగాలను సృష్టించగలుగుతాయి. మూలధన వ్యయాలను గణనీయంగా పెంచి 10 శాతం వృద్ధిరేటును సాధించినప్పటికీ, ఉద్యోగాల సృష్టిలో పెరుగుదల 2 శాతానికి మించి ఉండదు. ఇది, కొత్తగా కార్మిక విపణిలోకి ప్రవేశిస్తున్న మన యువజనుల ఉద్యోగ అవసరాలను ఏమాత్రం తీర్చలేదు. కనుక ఉద్యోగాలను సమృద్ధంగా సృష్టించేందుకు మనం ప్రత్యేక ప్రయత్నాలు చేయవలసిన అవసరముంది. ఇది జరగని పక్షంలో నిరుద్యోగం మరింతగా పెచ్చరిల్లిపోతుంది. అది సమాజంలో అంతులేని అశాంతికి దారితీస్తుంది.

# మధ్యయుగాలలోకి తిరోగమిస్తున్నామా?



ఏదేశ ప్రజలైనా తమ చరిత్ర, ఐక్యత, సాంస్కృతిక వారసత్వం గురించి తలుచుకుని ఉప్పొంగిపోతే అభ్యంతర పెట్టాల్సింది ఏమీ ఉండదు. భారతీయ జనతా పార్టీ నేతలు కానీ, ఇంకెవరైనా కానీ మన గత ఘన వైభవం గురించి చెప్పుకోవడం, వాటిని తావే కాపాడతామని నిజాయితీగా జనం ముందుకు వెళ్లడం కూడా ప్రశ్నించదగిన విషయమూ కాదు. కాని ఇతరుల మతాలను, ప్రవక్తలను అవమానపరచడం ద్వారా మన ఔన్నత్యం ఏ మాత్రమూ పెరిగే అవకాశం లేదు. అందుకే భారతీయ జనతా పార్టీకి చెందిన ఇద్దరు అధికార ప్రతినిధులు కొద్ది రోజుల క్రితం ఒక మతంపై చేసిన విద్వేష వ్యాఖ్యలు మనను తీవ్రంగా విమర్శించేందుకు కనీసం 15 దేశాలను పురిగొల్పాయి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఆయనకు ముందు పలువురు ప్రధానమంత్రులు ఆ దేశాలతో నిర్మించుకున్న సత్సంబంధాలు కొన్ని విద్వేషపూరిత వ్యాఖ్యల వల్ల దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందనడంలో సందేహం లేదు. నిజానికి ఇది అంతర్జాతీయ పర్యవసానాలకు సంబంధించిన విషయం మాత్రమే కాదు. మన దేశ ఔన్నత్యం గురించి సరిగా చెప్పుకోలేని భావ దారిద్ర్యానికి, దృక్పథ రాహిత్యానికీ, ఓటు బ్యాంకు రాజకీయాలకు మించి ఆలోచించలేని సంకుచిత మనస్తత్వానికీ నిదర్శనం. బ్రిటిష్ వారు ఈ దేశంలో జరిపిన దారుణాలు, హత్యాకాండ, అణచివేతలు అంతా ఇంతా కాదు. అదేసమయంలో భారతీయ చారిత్రక, సాంస్కృతిక సంపద గురించి తెలియజేసింది కూడా వారేనని మనం గుర్తించాల్సి ఉంటుంది. భారతదేశాన్ని ప్రపంచంలో కోట్లాది అతి గొప్ప పురావస్తు చిహ్నాల, కళాఖండాల సముదాయంగా ఒకప్పటి వైస్రాయ్ లార్డ్ కర్జన్ అభివర్ణించారు. భారతదేశం గురించి తెలుసుకోవాలంటే భారతీయులుగా వ్యవహరించాలని, ఆచార వ్యవహారాలను, సంప్రదాయాలను, భాషలను తెలుసుకోవాలని తొలి గవర్నర్ జనరల్ వారెన్ హేస్టింగ్స్ భావించారు, బ్రిటిష్ వారు బెంగాల్‌లో ప్రవేశించిన కొద్ది రోజుల్లోనే తొలి బెంగాలీ వ్యాకరణాన్ని ప్రచురించారు. సంస్కృతంలో బ్రిటిష్ వారు చేసిన తొలి ప్రచురణ మన భగవద్గీత అని ఎంతమందికి తెలుసు? భగవద్గీత ప్రపంచంలోనే మూల గ్రంథాల్లో ఒకటని, ఒక మహత్తరమైన, హేతుబద్ధమైన శైలిలో రచించిన ఈ గ్రంథానికి సాటిలేదని చెప్పిన విలియం హేస్టింగ్స్ భగవద్గీత ప్రచురణకు నిధులు కేటాయించాల్సిందిగా ఈస్టిండియా కంపెనీకి లేఖ రాశారు. బ్రిటిష్ కాలంలో ఎన్నో చారిత్రక స్థలాల పునరుద్ధరణ జరిగింది. పురాతన తాళప్రతులను వెలికి తీశారు. వేలాది నాణాలు, చిత్రాలను త్రవ్వి తీశారు. మన భిన్న సంస్కృతులను చాటి చెప్పే ఖజురహో, అజంతా, ఎల్లోరా గుహల ఔన్నత్యానికి అంతా ముగ్ధులయ్యేలా చేశారు. మహ్మదీయుల దురాక్రమణలకు ముందు భారతదేశం ఎలా ఉండేదో వెల్లడించారు. రాజులు, చక్రవర్తుల చరిత్రను తేదీల వారీగా నమోదు చేసే ప్రయత్నం చేశారు. తెగ, జాతి, భాష, మత పరమైన సంస్కృతులను కనిపెట్టారు. మొత్తం ఉపఖండాన్ని సర్వే చేసి మ్యాపింగ్ చేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే భారత దేశ ఆధునిక దృశ్యాన్ని వారు ప్రపంచానికి తెలియజేశారు. సర్ విలియమ్ జోన్స్, జేమ్స్ ప్రిన్సెప్, సర్ అలెగ్జాండర్ కన్నింగ్ హామ్, జేమ్స్ ఫెర్గుస్సన్, మెకంజీతో పాటు అనేకమంది వందలాది శతాబ్దాల నుంచి భారతదేశ చరిత్రను మనకు తెలియజేసిన తీరు అపూర్వం, అసాధారణం. వారి యాత్రా చరిత్రలు, జ్ఞాపకాలు, రాజకీయ వ్యాఖ్యానాలు, అధికార పత్రాలు వేలాది పుటల్లో నిక్షిప్తం చేశారు. కేవలం పురాతత్వ చరిత్రే 200కు పైగా పుటల్లో ఉంటుంది. 'నేను కృష్ణుడి ఆకర్షణకు లోనయ్యాను, రాముడికి ఉప్పొంగే అభిమానినయ్యాను. సృష్టికర్త బ్రహ్మను ఆరాధించాను. గ్రీకువీరులు అగమెమ్నాన్, అఖిల్లీస్, ఏజాక్స్ కంటే యుధిష్టిరుడు, అర్జునుడు, భీముడు తదితర యోధులు ఎంతో గొప్పవారని నాకు అనిపించింది' అని విలియం హేస్టింగ్స్ రాసుకున్నారు. 1783 సెప్టెంబర్ 1న ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కలకత్తాలో అడుగు పెట్టిన 37 ఏళ్ల విలియమ్ జోన్స్ ఆసియాటిక్ సొసైటీని స్థాపించి భారతీయ చరిత్రను పునర్మిర్మించే ప్రయత్నం చేశారు. సంస్కృత చట్టాల్ని, మనుస్మృతిని అధ్యయనం చేశారు. హిందూ న్యాయ శాస్త్రంపై ఏడుసంపుటాలు ప్రచురించారు. ప్రాచీన నగరాల్ని సందర్శించారు. హిందూమతంలో శృంగార కళ స్థానాన్ని ఆయన గుర్తించారు. రామలోచంద్ అనే పండితుడి వద్ద సంస్కృతం నేర్చుకున్నారు. 'సంస్కృతం గ్రీకు కంటే పరిపుష్టమైనది. లాటిన్ కంటే విస్తృతమైనది. క్రియలు, వ్యాకరణ రూపాల విషయంలో సంస్కృతం, గ్రీకు, లాటిన్ మూలాలు ఒకటైనప్పటికీ, సంస్కృతం వాటికంటే పరిశుద్ధమైనది. బహుశా ఇండో యూరోపియన్ భాషలకు ఎక్కడో కోల్పోయిన మూలాలుండి ఉంటాయనిపిస్తుంది' అని ఆయన అభిప్రాయపడ్డారు. భారత నాగరికత యూరోపియన్ నాగరికత కంటే ప్రాచీనం కావచ్చునని ఆయన అంగీకరించారు. 'భారతదేశంలో ప్రవేశించిన తర్వాత కొత్త జ్ఞానాన్ని సముపార్జించని రోజును జీవితం నుంచి కోల్పోయినట్లేనని భావిస్తాను' అని ఆయన రాశారు. ఆయన ఉదయాన్నే సూర్యుడికంటే ముందుగా లేచి ఏడు గంటలకు ముందే సంస్కృతం నేర్చుకోవడానికి సిద్ధపడేవారు. ఆ తర్వాత అరబ్ భాషను నేర్చుకుని ఉదయం 9 గంటలకల్లా కోర్టుకు వెళ్లేవారు. 'సంస్కృతం నాకు కొత్త ప్రపంచాన్ని పరిచయం చేసింది. అందులో కొన్ని లక్షల శ్లోకాలు, కావ్యాల్లో చరిత్ర దాగి ఉన్నది. వ్యంగ్య, విషాదాంత సాహిత్యం ఉన్నది. చట్టం, న్యాయం, వైద్యం, గణితం, ధర్మ నీతి శాస్త్రాలు అసంఖ్యాకంగా ఉన్నాయి' అని ఆయన రాసుకున్నారు. చదరంగం, అల్జీబ్రా భారతదేశం నుంచే వచ్చాయని గ్రహించారు. సంగీతంపై సంస్కృత ప్రతుల్ని అధ్యయనం చేశారు. కాళిదాసు శాకుంతలాన్ని ఆయన అనువదించారు. హిందూయిజంపై 31 వ్యాసాలు రాశారు. భారతీయ సమాజానికి అద్వితీయమైన సేవ చేసిన విలియమ్ జోన్స్ అనారోగ్యంతో కేవలం 47 ఏళ్లకే మరణించారు. ఆయన స్థాపించిన ఆసియాటిక్ సొసైటీ కోల్‌కతాలో ఇంకా ఉన్నది. జోన్స్ చేసిన పనిని జేమ్స్ ప్రిన్సెప్ ముందుకు తీసుకువెళ్లారు. నాణేల నిపుణుడుగా భారత్‌లో ప్రవేశించిన ఆయన శిలాశాసనాలు, ఢిల్లీ, అలహాబాద్ తదితర ప్రాంతాల్లో ఉన్న ప్రాచీన స్తూపాలపై రచించిన ప్రాచీన ఇండో%––%ఇరానియన్ ఖరోస్తి లిపి, గుప్తులు, మౌర్యుల కాలం నాటి బ్రాహ్మీ లిపి అంతరార్థాన్ని ప్రపంచానికి తెలియజేశారు. గుజరాత్‌లోని గిర్నార్ పర్వత ప్రాంతాల్లో రాళ్లపై రచించిన లిపిని బ్రిటిష్ సైనికాధికారి జేమ్స్ టాడ్ కనిపెడితే, దాని అర్థాన్ని ప్రిన్సెప్ విశదీకరించారు. ఒడిషాలోని ధౌళిలో రాళ్లపై నిక్షిప్తమైన బ్రాహ్మీ లిపి ద్వారా అశోకుడి చరిత్రను ప్రపంచానికి వెల్లడించారు. సాంచీలో లభించిన లిపిని కూడా పరిష్కరించింది ఆయనే. ప్రిన్సెప్ కేవలం 40 సంవత్సరాల వయసులో మరణిస్తే, ఆయన కృషిని కొనసాగించిన బ్రిటిష్ సైనికాధికారి అలెగ్జాండర్ కన్నింగ్ హామ్ సారనాథ్‌ను వెలికి తీసి భారతదేశంలో బౌద్ధ చరిత్ర గురించి తెలిపారు. కశ్మీర్‌లో ఆలయ శిల్పకళ గురించి అధ్యయనం చేశారు. తక్షశిల, నలంద, శ్రావస్తి, వైశాలి, కోశాంబి వంటి అనేక చారిత్రక స్థలాలను ఆయన గుర్తించారు. ఆ తర్వాతే గాంధార కళ గురించి ప్రపంచానికి తెలిసింది. ఆయన భారత ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ తొలి డైరెక్టర్ కూడా. ప్రాచీన భారత భౌగోళిక శాస్త్రాన్ని ఆయన రచించారు. వాస్తు శాస్త్రవేత్త జాన్ మార్షల్ నేతృత్వంలో సింధూలోయనాగరికతను చాటిచెప్పే మొహెంజోదారో, హరప్పాలను త్రవ్వి తీశారు. 'భారత్‌లో మా కవులు గానం చేస్తే, మా చిత్రకారులు చిత్రాలు గీస్తే, మా కథానాయకులు జీవిస్తే, యూరప్‌లో ప్రతి మనిషి పెదాలపై శాశ్వతంగా నిలిచేవి' అని రాజపుత్రుల గురించి బ్రిటిష్ చరిత్రకారుడు ఇ.బి హావెల్ రాశారు. కల్నల్ మెకంజీ సేకరించిన తాళపత్రాలు, లిపులు, నాణాలే ఇప్పటికీ భారత చరిత్ర పునర్నిర్మాణానికి దోహదం చేస్తున్నాయి. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి స్థూపంతో పాటు అనేక చారిత్రక అవశేషాల గురించి ఆయన ప్రపంచానికి తెలిపారు. భారతదేశంలోని వివిధ జాతులపై అయిదు దశాబ్దాల పాటు అధ్యయనం చేసిన హాడ్జ్‌సన్ తన జీవితంలో అత్యధిక కాలం హిమాలయాల్లో యోగిలా జీవించారు. ప్రాంతీయ భాషల్ని గౌరవించాలని చెప్పిన ఆయన మెకాలే విద్యావిధానాన్ని వ్యతిరేకించారు. ఇలా బ్రిటిష్ వారు భారతీయ సాంస్కృతిక చారిత్రక వారసత్వం గురించి చేసిన అన్వేషణ, పరిశోధన, తెలియజేసిన వాస్తవాల గురించి చెబితే ఉద్గ్రంథమే అవుతుంది. భారతీయ సాంస్కృతిక ఔన్నత్యం గురించి చెప్పడానికి మనకు అపారమైన చరిత్ర ఉన్నది. కళలు, ఆయుర్వేదం, గణితం, సంగీతం, నృత్యం, శిల్పకళ, వాస్తు శాస్త్రం, చదరంగం ఎన్నో ఏళ్ల నుంచి విలసిల్లిన నాగరికత ఇది. జ్ఞానాన్వేషణకు, ప్రశ్నకూ, హేతువాదానికీ నిలయం ఇది. భారతీయ జనతా పార్టీ కానీ, వారి ప్రతినిధులు కానీ, వారి భావజాలం ఉన్నవారు కానీ వీటన్నిటి గురించి ఏనాడూ చెప్పిన పాపాన పోలేదు. నాడు ఒక విలియమ్ జోన్స్, ఒక ప్రిన్సెప్, ఒక మెకంజీ తదితరులు బ్రిటిష్ వారైనప్పటికీ ముక్కలు ముక్కలుగా మారిన భారతీయ ఆత్మలోని ఐక్యతను కనిపెట్టే ప్రయత్నం చేస్తే, ఇవాళ మన నేతలు భారతీయ ఆత్మను ముక్కలు ముక్కలు చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. 'ప్రతి మసీదులో లింగాన్ని వెతికే పనిచేస్తూ వివాదాలు రేకెత్తించనవసరం లేదు' అని సాక్షాత్తూ ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్ భాగవత్ సైతం అన్నారంటే బిజెపి స్వయంగా నిందించిన ఉన్మాదశక్తుల ప్రాబల్యం ఎంత పెరుగుతున్నదో అర్థమవుతోంది. అధికారప్రతినిధుల విషయమే ఇలా ఉంటే, బ్రిటిష్ వారు ప్రవేశించకముందు భారత్‌లో నెలకొన్న మధ్య యుగాల మూఢాంధకార ప్రపంచంలో మళ్లీ మనం ప్రవేశిస్తున్నామా అన్న ఆలోచన కలిగేంతగా ఎన్నో అనధికార శక్తులు కూడా ప్రయత్నిస్తున్నాయి. ఒక కర్ణాటకలోనో, ఒక తెలంగాణలోనో లేదా మరో రాష్ట్రంలోనో విజయం సాధించడమనే తాత్కాలిక లక్ష్యాలకోసమే ఈ శక్తులకు ప్రేరణ కలిగిస్తే అంతకంటే విషాదం ఇంకొకటి లేదు.

# నోరు మెదపరే...! ఎందుకు మార్చాలని..?

భిన్నత్వంలో ఏకత్వం అని
ఈ దేశాన్ని కీర్తించబడేలా చేసినందుకా...
భారత ప్రజలమైన మేముఅని ప్రస్తావన
మొదలు పెట్టినందుకా...కులం, మతం,
జాతి, వర్ణం, లింగ వివక్ష లేకుండా
18 ఏళ్ళు పైబడిన అందరికీ
ఒకే ఓటు – ఒకే విలువ యిచ్చినందుకా...
3 వ ఆర్టికల్ ద్వారా
ప్రజాభీష్టం మేర నూతన రాష్ట్రాల
ఏర్పాటుకు మార్గం చూపినందుకా...
5 వ ఆర్టికల్ ద్వారా
ఇక్కడ పుట్టిన ప్రతీ ఒక్కరికీ
భారత పౌరసత్వం యిచ్చినందుకా...
14 ఆర్టికల్ ద్వారా
నీకు అన్నింటా సమానత్వం
కల్గించినందుకా..
15 ఆర్టికల్ ద్వారా
అన్ని రకాల వివక్షల నుండి
నిను దూరం చేసినందుకా...
16 ఆర్టికల్ ద్వారా
ఉద్యోగ విషయాల్లో సమాన అవకాశాలను
అందరికీ కల్పించినందుకా...
17 వ ఆర్టికల్ ద్వారా
ఎక్కడా అస్పృశ్యత పాటించరాదని
రాసినందుకా
19 వ ఆర్టికల్ ద్వారా
నోరు మెదపాలంటేనే భయపడే మనకు
భావ ప్రకటనా స్వేచ్ఛను
అందించినందుకా...
21 ఆర్టికల్ ద్వారా
నీ ప్రాణానికి మరియు
వ్యక్తిగత స్వాతంత్ర్యమునకు
రక్షణ కల్పిస్తున్నందుకా...
ఉచిత నిర్భంద విద్యను అందరికీ
అందించాలని రాసినందుకా...
23,24 ఆర్టికల్ ద్వారా
దోపిడీ నుండి రక్షణ
వెట్టిచాకిరీ, బానిసత్వం నుండి
విముక్తి కల్పిస్తున్నందుకా...
25 ఆర్టికల్ ద్వారా
స్వేచ్ఛాయిత మతావలంబన ఆచరణ
ప్రచార హక్కులను కల్పించినందుకా....
ఆర్టికల్ 51%ూ(ష్ట్ర%) ద్వారా
శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండి
మానవతా వాదం మరియు జిజ్ఞాస ను
పెంపొందించుకోవాలని చెప్పినందుకా...
ప్రతీ భారతీయ పౌరునికి
ప్రాథమిక కర్తవ్యాన్ని భోదిస్తున్నందుకా...
340 ఆర్టికల్ ద్వారా
వెనకబడిన వర్గాలకు –
341 ఆర్టికల్ ద్వారా షెడ్యూల్ వర్గాలకు
–
342ఆర్టికల్ ద్వారా షెడ్యూల్ తెగలకు
సర్వ హక్కులను ఇచ్చి గుర్తించినందుకా...
అసలు ఎందుకు మార్చాలి అని
ఒక్కడు కూడా నోరు మెదపరే...!
తన ముందు తరాల
బహుజన మహనీయుల త్యాగాల్ని
ఒంట బట్టించుకుని – మనకోసం
వెల కట్టలేని త్యాగాన్ని చేసిన
ఆ మహనీయుని ఆశయాలను కాకుండా
కులం, మతం గజ్జిని ఒళ్ళంతా నింపుకున్న
నీవు
అదే గజ్జితో ఆధిపత్య వర్గాలకు
బానిసవై గులాము చేస్తావా...!
అంతరించిపోయే స్థితిలోని మన
బతుకుల్ని
భారత రాజ్యాంగం ద్వారా
పునర్నిర్మాణం చేసి మనకు ఆయన
జీవితమిస్తే
సుఖాలకు అలవాటుపడి నేడు నోరు
మెదపరా...!
రాజ్యంగానికి నీవు కాదు రక్షణ
అదే మనకు రక్షణ అని గుర్తించి
నిలబడినప్పుడే
నీకు మనుగడ – ఈ దేశానికి మనుగడ

# పాన్ ఇండియా అర్థం మారుతోందా..?

తెలుగు సినిమా రంగంలో వినిపిస్తున్న బజ్ వర్డ్ 'పాన్ ఇండియా మూవీ' మరి, 'పాన్ ఇండియన్ మూవీ' అంటే ఏమిటి? ఏదో ఒకటి రెండు సినిమాలు దేశవ్యాప్తంగా డబ్బింగ్ అయిపోతే 'పాన్ ఇండియన్' అయినట్టేనా? కమలహాసన్ హైదరాబాద్ వచ్చి 'పాన్ వరల్డ్' సినిమా తీయాలనేసి వెళ్లిపోయారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఆయా సినిమాలు విడుదలై విజయవంతమైతే, అక్కడి ప్రజలను ఆకట్టుకుంటే దాన్ని 'పాన్ ఇండియన్' అనాలి. అనేక భాషలలోకి డబ్ చేసి విడుదల చేస్తే అవి డబ్బింగ్ సినిమాలే అవుతాయి. గతంలో ఎంజీ రామచంద్రన్, శివాజీ గణేశన్‌లాంటివాళ్ల సినిమాలు తెలుగులో వచ్చినప్పుడు వాటిని డబ్బింగ్ సినిమాలు అనేవాళ్లు. తెలుగు సినిమాలు దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వసూలు చేస్తూ విజయసోపానాలు ఎక్కుతున్నాయనే మరో వాదనా ఉంది. అంటే 'పాన్ ఇండియా' అన్న భావనకు వసూళు మాత్రమే కారణమంటారు. ఒక 'పుష్ప' లేదా 'ఆర్‌ఆర్‌ఆర్'లాంటివి కొన్ని ఆ కోవలోకి వస్తాయి వాటితో పాటు 'పాన్ ఇండియన్ స్టార్' అని పిలిపించుకున్న ప్రభాస్ సినిమా




'రాధేశ్యామ్' చిరంజీవి అండ్ చరణ్ సినిమా 'ఆచార్య' ఎంత పెద్ద ఫ్లాప్ చెప్పుకోవాల్సిన పని లేదు. ఈ నేపథ్యంలో కమర్షియల్‌గా కూడా తెలుగు సినిమా ఇంకా 'పాన్ ఇండియన్' స్థాయికి రాలేదన్నది వాస్తవం. కలెక్షన్స్ విషయంలో ఎవరెంతగా నిజాలు చెబుతున్నారో తెలీదు. ప్రచారాన్ని బట్టి వాళ్లంతా ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో టాక్స్ కట్టాలి. కడుతున్నారా? 'లోగుట్టు పెరుమాళ్లకెరుక' ఇక మన ప్రభుత్వాలు అడక్కముందే టికెట్ రేట్లు పెంచుకోవడానికి అనుమతులిస్తాయి. టాక్స్ విషయంలో మాత్రం ఏ మాటా బహిరంగంగా వుండదు. అవన్నీ మన కెందుకు కానీ, అకడమిక్‌గా ఆలోచిస్తే ఈ 'పాన్ ఇండియా' అనే దానిలోనే ఏదో అర్థ రాహిత్యం ఉందనిపిస్తుంది. ఎందుకంటే, మన దేశంలో ప్రతి ఆరు కోసుల దూరంలో ఉన్న ప్రజల భాష, యాస, జీవన విధానం, ఆహారపుటలవాట్లు, ఆహార్యంలో భిన్నత్వముంటుంది. అంత వైవిధ్యభరిత దేశం మనది. అలాంటప్పుడు ఒక సినిమా 'పాన్ ఇండియన్' కావాలంటే చాలా లక్షణాలను కలిగి ఉండాలి. మన తెలుగు సినిమా దాదాపు 70వ దశకం ఆరంభం నుండే కనీస ప్రాంతీయ లక్షణాలను కోల్పోయిందనేది వాస్తవం. ప్రాంతీయ సినిమాగా నిలబడాలంటే ఆ ప్రాంతపు ప్రజల జీవితాలూ, జీవన విధానాలూ, భాషాసంస్కృతులు వాటిలో ప్రతిబింబించాలి. కానీ, ఆ పరిస్థితి మెజారిటీ సినిమాలలో లేకుండా పోయింది. ఏదైనా ఒక ప్రాంతీయ సినిమా గొప్ప వాస్తవికతతో రూపొంది, మొత్తం భారతీయ సమాజం అందులో ఐడెంటిఫై అయితే, అది 'పాన్ ఇండియన్' సినిమా అవుతుందని నేననుకుంటాను. అది వ్యాపార సినిమా అయినా సరే. తెలుగులో ఆ సినిమాలు రావడానికి ఇంకా చాలా సమయం పడుతుంది. ప్రాంతీయంగా ఈశాన్య రాష్ట్రాల నుంచి వస్తున్న సినిమాల గురించి మాట్లాడుకోవాలి. ఇప్పటికీ ఇంకా అనావిష్కృతంగా ఉన్న అక్కడి భాషా సంస్కృతులు, జీవన విధానమూ అన్నీ ఇటీవల అక్కడ నుంచి వచ్చిన సినిమాలలో మనకు స్వచ్ఛంగా కనిపిస్తాయి. అవి దేశ విదేశాలలో మన్ననలు కూడా అందుకున్నాయి. ప్రకృతి సిద్ధ నదీనదాలూ, పర్వతాలతో, స్వచ్ఛ వాతావరణంతో తులతూగే ఈశాన్య భారతం నుంచి వచ్చిన సాహిత్యం, సంగీతం, సినిమా మొదలు అన్ని కళలూ అత్యంత ప్రాంతీయమై, దేనికీ అనుకరణ కాకుండా, అసలు సిసలు కళారూపాలుగా ఉంటాయి. అస్సామీ సినిమా 'జాలీవుడ్' గా పిలవబడుతున్నది. 1935లో జ్యోతిప్రసాద్ అగర్వాలా నిర్మించిన 'జోయ్‌మతి'తో అసామీ సినిమా ప్రారంభమైంది. ఇటీవల దర్శకురాలు రీమాదాస్ రచించి, దర్శకత్వం వహించిన సినిమా 'విలేజ్ రాక్ స్టార్స్' సహజంగానూ, గ్రామీణ నేపథ్యంలోనూ చిత్రించబడింది. అసామ్ జనజీవన సజీవ దృశ్యంలా సాగుతుంది. మహిళలు ముఖ్యంగా అమ్మాయిలు స్వంత కాళ్లపై నిలబడడం, వ్యక్తిత్వ నిర్మాణం రూపొందించుకోవడం, తన కలలను సాకారం చేసుకోవడం అనే అంశాలపై ఈ సినిమా సాగుతుంది. విజువల్‌గా అద్భుతంగా ఉండి అబ్బుర పరుస్తుంది. ఓ మారుమూల గ్రామంలో ధును అనే పదేళ్ల అమ్మాయి విధవరాలైన తన తల్లి, బద్ధకస్తుడు అయిన అన్నతో కలిసి జీవిస్తుంటుంది. తల్లి చేసిన తినుబండారాలను అమ్మకు రావడానికి జాతరకు వెళ్లిన ధును అక్కడ ఒక బాండ్ ప్రదర్శన చూసి అబ్బురపడుతుంది. ఒక కార్టూన్ పుస్తకం చూసి ప్రభావితమవుతుంది. తానూ ఒక గిటారిస్ట్ కావాలని, తానూ ఒక బాండ్ రూపొందించుకోవాలని కలలు కంటుంది. పాజిటివ్‌గా ఉంటే కలలు సాకారమవుతాయని, దాంతో దేన్నయినా సాధించుకోవచ్చునని అర్థం చేసుకుంటుంది. పేదరికం, అసహాయత అడ్డు పడుతున్నా దీక్షతో ఒక్కో రూపాయి కూడబెడుతుంది. అప్పుడే ధును రజస్వల అవుతుంది. ఆచారాల ప్రకారం తంతు నిర్వహిస్తారు. అప్పటి నుంచి ఆంక్షలు మొదలవుతాయి. చీరె కట్టుకోవాలని, మగపిల్లలతో కలిసి తిరగొద్దని చెబుతారు. ధును తల్లి అందుకు భిన్నంగా తన బిడ్డకు పూర్తి స్వాతంత్ర్యాన్ని ఇస్తుంది. వరదలకు వాళ్లకున్న కొద్ది భూమిలో పంట కొట్టుకు పోతుంది. ఏటా వరదలకు కొట్టుకుపోయే ఈ వ్యవసాయం ఎందుకు చేయాలని ధును తల్లిని అడుగుతుంది. మునిగిపోతుందని ఏమీ చేయకుండా ఉండలేము కదా? అంటుంది తల్లి. రూపాయి రూపాయి కూడబెట్టిన ధును తన గిటార్ కలను నెరవేర్చుకుంటుంది. ఇక 'లోక్ తక లయిరంబీ ' సినిమాకు పబ్బాన్ కుమార్ దర్శకత్వం వహించారు, ఫుండి సరస్సులో మణిపూర్ ప్రభుత్వం చేపట్టిన 'బయోమాస్ క్లియరెన్స్' కార్యక్రమం ఫలితంగా నిర్వాసితులైన మత్స్యకారుల జీవనపోరాటం ఈ సినిమా. మణిపూర్ జీవన చిత్రంగా నిలుస్తుంది. మరో సినిమా 'నానా' మన కథే. తియాకుం జుక్ తీసిన ఈ సినిమా నాగా ఫిలిం. ఇక త్రిపురకు చెందిన అత్యంత సారవంత రైమా లోయ ప్రాంతం దుమ్‌బూర్ డ్యాం నిర్మాణం వలన ఎట్లా మునిగిపోయిందో, ఫలితంగా ఎంతమంది నిర్వాసితులయ్యారో, వారి జీవితాల చుట్టూ తిరుగుతుందీ సినిమాదేశంలో మారుమూల ప్రాంతం ఈశాన్య రాష్ట్రాల నుంచి అత్యంత ప్రతిభావంత ప్రాంతీయ సినిమాలు అనేకం వస్తున్నాయి. అదే తరహాలో మన తెలుగు సినిమాలు కూడా ప్రాంతీయ సినిమా లక్షణాలను పుణికి పుచ్చుకుని 'పాన్ ఇండియా' సినిమాగా ఎదగాలి. ఆ సినిమాలు వ్యాపారాత్మకం అయినా సరే. 'ఆల్ ది బెస్ట్ తెలుగు ఫిలిం ఇండస్ట్రీ'.

# నేరుగా పంచాయితీ ఖాతాల్లో జమ

Panchayat Raj & Rural Employment
Government of Telangana

హైదరాబాద్, జూన్ 8, :ఆర్థిక సంఘం నిధులపై రాష్ట్రానికి పెత్తనం లేకుండా పోతోంది. వచ్చేనెల నుంచి నేరుగా పంచాయతీల ఖాతాల్లోనే జమ కానున్నాయి. కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం డైవర్ట్? చేసుకునే అవకాశం లేకుండా కేంద్రం బ్రేక్? వేసింది. ఇప్పటికే ఉపాధి హామీ నిధులను నేరుగా ఇస్తున్నారు. మహిళా సంఘాలకు ఇచ్చే వడ్డీ రాయితీని కూడా డైరెక్ట్? గా విడుదల చేస్తున్నారు. తాజాగా పంచాయతీ నిధులపై ఆంక్షలు మొదలయ్యాయి. మొత్తం 12వేల గ్రామ పంచాయతీలు స్టేట్? బ్యాంకు ఆఫ్? ఇండియాలో కొత్త ఖాతాలు తెరిచారు. ప్రతినెలా వచ్చే దాదాపు రూ. 300 కోట్లకుపైగా ఫండ్స్?పై రాష్ట్రానికి అధికారం లేకుండా పోయింది. ప్రస్తుత పరిస్థితుల్లో పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని 15వ ఆర్థిక సంఘం, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులే దిక్కవుతున్నాయి. జనాభా ఆధారంగా ఏడాదికి ఒక్కో మనిషికి రూ. 1760 చొప్పున ఈ ఫండ్స్? వస్తున్నాయి. ఈ లెక్కన 500 జనాభా ఉండే గ్రామ పంచాయతీకి ఏడాదికి రూ. 8 లక్షలకుపైగా వస్తున్నాయి. ప్రతి నెలా అన్ని గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి నిధులు ఇస్తున్నారు. వాటికి కొంత కలుపుకుని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వాల్సి ఉండగా.. పెండింగ్? పెడుతోంది. కేంద్రం నుంచి వస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీజింగ్? చేస్తోంది. వాటిని ఇతర పథకాలకు మళ్లిస్తోంది. దాదాపు ఏడెనిమిది నెలలు వాడుకుంటోంది. దీంతో గ్రామాలకు వేల కోట్లు పెండింగ్? పడుతున్నాయి. చిన్న చిన్న పనులకు కూడా చిల్లిగవ్వ లేకపోవడంతో పంచాయతీల్లో ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నాయి. చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచ్? లు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. చెక్కులు రెడీ చేసి ట్రెజరీలకు పంపిస్తే.. అవి తిరిగి వస్తున్నాయి. రాష్ట్ర సర్కారు పల్లె ప్రగతి లాంటి కార్యక్రమాలు చేపట్టినప్పుడల్లా లక్షలకు లక్షలు బయట అప్పులు తేవాల్సి వస్తోందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీల్లో ఫండ్స్? లేకపోవడం వల్ల గ్రామస్తులు అడిగే చిన్నచిన్న పనులు కూడా చేయించలేక తలదించుకోవాల్సి వస్తోందంటున్నారు. చాలా గ్రామాల్లో చెత్త ఎత్తడానికి, మొక్కలకు నీళ్లు పోయడానికి రూ. 5 లక్షలు పెట్టి కొత్త ట్రాక్టర్, రూ. 1.88 లక్షలు పెట్టి ట్రాక్టర్ ట్రాలీ, రూ. 1.83 లక్షలు పెట్టి ట్యాంకర్ కొనుగోలు చేశారు. ఇప్పుడీ ట్రాక్టర్లు ఆయా గ్రామపంచాయతీలకు గుదిబండగా మారాయి. ట్రాక్టర్ నడిపే డ్రైవర్ జీతం, రోజూ డీజిల్ ఖర్చులు కూడా సర్దుబాటు కావడం లేదు. కేంద్రం నుంచి వచ్చిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి, ఇతర పథకాలకు వాడుతుండటంతో ఆర్థిక ఇబ్బందులు మరింత ఎక్కువవుతన్నాయి. ఇప్పటికే పలు పథకాల్లో రాష్ట్ర పెత్తనాలను తగ్గించారు. జవహర్ రోజ్? గారి యోజన, ప్రధాని గ్రామ సడక్ యోజన, నరేగా వంటి పథకాలను రాష్ట్రాల ద్వారా కాకుండా నేరుగా కేంద్రం పంచాయతీలకు ఇస్తోంది. ఉపాధి హామీలో రోజువారీ కూలీల డబ్బులు కూడా నేరుగా ఢిల్లీ నుంచి కేంద్రమే పంచుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో పంచాయతీలకు అధికారాలిచ్చే విధంగా కేంద్రం చర్యలు తీసుకుంటోంది. పంచాయతీల్లో అభివృద్ధి పనులకు మార్గం సుగమం చేసేలా నిధులను డైరెక్ట్? గా పంపిస్తోంది. దీంతో గ్రామాల్లో చేపట్టిన పనులకు బిల్లుల చెల్లింపులో జాప్యం ఉండదని భావిస్తోంది. వచ్చేనెల నుంచి నేరుగా పంచాయతీల ఖాతాల్లోకే నిధులు సమకూరనున్నాయి. దీనికోసం పంచాయతీలకు కొత్తగా బ్యాంకు ఖాతాలు తెరిచారు. ఈ విధానంతో సర్పంచులకు ఊరట లభించనున్నట్లు అంచనా వేస్తున్నారు. కేంద్రం నుంచి వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాల్లోనే జమ చేసే విధంగా జీవో నంబర్ 18 విడుదలైంది. గ్రామ సభలో తీర్మానించిన పనుల బిల్లులను వెంటనే తీసుకోనున్నారు. ఇప్పటివరకు ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు అందేవి. అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా నిధులను అందజేయనున్నది. వాస్తవానికి ఇప్పటివరకు ఉన్న పరిస్థితులతో మంజూరైన నిధులను పంచాయతీల ఖాతాల్లోకి చేరేందుకు రెండు, మూడు నెలల సమయం పట్టేది. ఈ కారణంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, బోర్లు, పైపులైన్ల మరమ్మతులు వంటి పనులు చేపట్టినా.. బిల్లుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితులు ఉండేవి. ఇది పంచాయతీలకు భారంగా మారింది. వచ్చే నిధులను వాడుకుంటున్న రాష్ట్రం.. ఎస్‌టీవోల్లో పంచాయతీల ఖాతాలను ఫ్రీజింగ్ చేస్తోంది. సకాలంలో పనులు చేసినా.., పంచాయతీ ఖాతాల్లో నిధులు ఉన్నా.. సర్పంచులు బిల్లులు తీసుకోలేని దుస్థితి ఉండేదికేంద్ర ప్రభుత్వం గ్రామాలకు నేరుగా ఇచ్చే ఈజీఎస్ ఫండ్స్ పై రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి అధికారం లేదు. గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన లేబర్ వర్క్ ఆధారంగా 60:40 రేషియోలో ఫండ్స్? రిలీజ్?చేయాలి. లక్ష్యానికి తగ్గట్టుగా లేబర్?తో కష్టపడి పనులు చేయించుకున్న పంచాయతీలకు మెటీరియల్? వర్క్? కింద 40 శాతం నిధులను నేరుగా ఖర్చు చేసుకునే అవకాశం ఉండేది. కానీ..ఈ 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలోకి మళ్లించుకుంది. తమ ఊరికి వచ్చిన నిధులపై గ్రామ సభలు పెట్టుకొని పనులు గుర్తించడంతో పాటు, అవసరమైన సీసీ రోడ్లు, పొలాలకు మట్టిరోడ్లు, మెటల్ రోడ్లు, చెరువులకు తూములు, మత్తళ్లు, పంట కాల్వల రిపేర్లు, ఇతరత్రా చిన్న, చిన్న సిమెంట్ వర్కులు చేసుకునే అధికారాన్ని కూడా పంచాయతీల నుంచి రాష్ట్ర ప్రభుత్వం గుంజుకున్నది. గడిచిన ఏడేండ్లలో రాష్ట్రానికి కేంద్రం నుంచి రూ. 15,738 కోట్ల ఉపాధి నిధులు రాగా, ఇందులో మెటీరియల్?వర్క్? కు సంబంధించి సుమారు రూ. 6 వేల కోట్లను గ్రామ పంచాయతీలకు ఇవ్వాలి. కానీ వాటిని స్టేట్? గవర్నమెంట్? తన ఖాతాకు మళ్లించుకొని తనకు ఇష్టమొచ్చిన చోట, ఇష్టమొచ్చినట్లు ఖర్చు పెడుతోంది. తన వాటాగా ఈజీఎస్? కింద పంచాయతీలకు ఇవ్వాల్సిన సుమారు రూ. 1500 కోట్లను కూడా తన దగ్గరే పెట్టుకున్నది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం కీలక మార్పులు తీసుకువచ్చింది.

# ముందస్తు వ్యూహంతో రంజిత్ రెడ్డి..!

హైదరాబాద్, జూన్ 8, :రాష్ట్రవ్యాప్తంగా సాధారణ ఎన్నికల కోసం హడావుడి కొనసాగుతుంటే, రంగారెడ్డి జిల్లా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్లో మాత్రం పాలకవర్గం మార్పుపై చర్చ సాగుతోంది. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా, పదవులతో పాటు ఆర్థిక లావాదేవీలే లక్ష్యంగా నేతలు సాగుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీలో రెండు వర్గాలుగా చీలిక ఏర్పడింది. మేయర్ వర్గానికి వ్యతిరేకంగా డిప్యూటీ వర్గం పావులు కదుపుతోంది. మేయర్ కు ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్ కు ఎంపీ మద్దతు ఉన్నట్లు కార్పొరేషన్ లో గుసగుసలు వినిపిస్తున్నాయి. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అత్యంత కీలకమైన మున్సిపాలిటీ బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్. ఈ కార్పొరేషన్ ఎవరిగుప్పిట్లో ఉంటుందో, నియోజకవర్గంలో వారి ఆధిపత్యం కొనసాగుతుందనే ప్రచారం ఉంది. అయితే భవిష్యత్తులో ఎమ్మెల్యే బరిలో నిలిచేందుకు, చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ఆసక్తి చూపిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో భాగమైన రాజేంద్ర నగర్, పరిగి నియోజకవర్గాల్లో ఏదో ఒక ప్రాంతం నుంచి పోటీ చేస్తారని ఊహాగానాలున్నాయి.

ఇదే అదనుగా ఎంపీకి అత్యంత సన్నిహితుడిగా పేరున్న బండ్లగూడ డిప్యూటీ మేయర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విపక్షంతో పాటు స్వపక్ష నేతలు రగిలిపోతున్నారు. బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్లో 22మంది కార్పొరేటర్లు ఉన్నారు. ఇందులో 16 మంది టీఆర్ఎస్, ముగ్గురు కాంగ్రెస్, ఇద్దరు బీజేపీ. ఒకరు ఎంఐఎం. అయితే పూర్తి కోరంతో ఎమ్మెల్యే ఆశీస్సులతో ప్రస్తుత మేయర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కానీ రంజిత్ రెడ్డి చేవెళ్ల ఎంపీగా ఎన్నికైన తర్వాత, పార్లమెంట్ పరిధిలో తమ వర్గాన్ని బలోపేతం చేసుకునేందుకు, వ్యక్తిగత క్యాడర్ ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ క్రమంలో కార్పొరేషన్ పరిధిలోని టీఆర్ఎస్ శ్రేణులు రంజిత్ రెడ్డికి దగ్గరయ్యారు. అందులో పాలక వర్గానికి చెందిన డిప్యూటీ మేయర్ ఉండటం చర్చనీయాంశంగా మారింది. ప్రధానంగా ఎమ్మెల్యేలు ఏ స్థానం నుంచి ఎవరు పోటీ చేస్తున్నారు? ఎవరికి అధిష్టానం ఆశీస్సులుంటాయి? ప్రజల్లో ఆరోపణలు లేని నేతలు ఎవరున్నారనే చర్చలు సాగుతున్నాయి. ఈ సందర్భంలో రాజేంద్రనగర్ నుంచి ఎంపీ రంజిత్ రెడ్డి అసెంబ్లీకి పోటీ చేయాలనే డిమాండ్ ను అనుచరులు తెరపైకి తెచ్చినట్లు సమాచారం. దీంతో ఎంపీ రంజిత్ రెడ్డి, బండ్లగూడ జాగీర్ పాలకవర్గంలో ఆధిపత్యం ప్రదర్శించేందుకు ప్లాన్ చేస్తున్నారట. అధికార పార్టీ మద్దతుతో గెలిచిన 16 మంది కార్పొరేటర్లలో నలుగురు మేయర్ వైపు వుంటే, 12 మంది డిప్యూటీ మేయర్ వైపున్నారు. ఇదంతా మేయర్ వ్యక్తిగత వ్యవహారంతో విసుగెత్తివర్గాలుగా విడిపోయాయనే వాదన వుంది. కానీ అదే డిప్యూటీ మేయర్ కు కాంగ్రెస్ కార్పొరేటర్లు ముగ్గురు, ఎంఐఎం కార్పొరేటర్ల మద్దతు ఉండటం వెనుక ఆంతర్యం ఏంటనే చర్చ జరుగుతోంది. ఇదే తరుణంలో కార్పొరేటర్ల గోవా టూర్ అగ్నికి ఆజ్యం పోసింది. 12 మంది కార్పొరేటర్లను గోవా టూర్ తీసుకెళ్లారట డిప్యూటీ మేయర్. మరో నలుగుర్ని అండర్ గ్రౌండ్ లో ఉంచారట. క్యాంపు రాజకీయాల తరహాలో గోవా టూర్, అండర్ గ్రౌండ్ ఏంటి అంటూ చర్చ జరుగుతోంది. డిప్యూటీ మేయర్ ఉద్దేశమేంటని అడుగుతున్నారట. ఇదంతా ఎమ్మెల్యే, ఎంపీల ఆధిపత్యం నిరూపించుకునేందుకేనని చర్చ జరుగుతోంది. పాలకవర్గంలో మార్పు తెచ్చేందుకూ తెరవెనక పావులు కదుపుతున్నారన్న మాటలూ వినపడుతున్నాయి

# అర్థరాత్రి పబ్‌లు తెరిచి ఉంటే భౌతిక దాడులే..

(మొదటి పేజీ తరువాయి)

ఫోరెన్సిక్ ఆధారాలు మాయం.. అసలు నిందితులను తప్పించే యత్నం? ఇన్నోవా వాహనంలో బాలికపై జరిగిన సామూహిక అత్యాచారం ఘటనపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ చెప్పిన కథనం చూస్తుంటే ఈ నేరంతో ప్రమేయమున్న కొందరు కీలక వ్యక్తులను తప్పించే ప్రయత్నం చేస్తున్నట్టుగా స్పష్టమవుతోందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. నిందితులు, బాధితురాలు తొలుత ప్రయాణించిన బెంజ్ కారు, ఆ తర్వాత ప్రయాణించిన ఇన్నోవా వాహనం ఈ కేసులో అత్యంత కీలకమైన ఆధారాలని, అలాంటప్పుడు వాటి యజమానుల వివరాలను ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. మోటార్ వాహన చట్టం ప్రకారం నేరానికి ఉపయోగించిన వాహన యజమానులపై కేసులు పెట్టాలని, అలాగే పోక్సో చట్టం ప్రకారం నేరానికి సహకరించినవారిపై కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వంలో కీలక పాత్ర వహిస్తున్న వక్ఫ్ బోర్డ్ ఛైర్మెన్, ఎంఐఎం నేతల పిల్లలు ఈ ఘోరానికి పాల్పడ్డారని, వారిలో మైనర్లు ఉన్నారని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ చెబుతున్నారని గుర్తుచేశారు. అలాగే ఇన్నోవాను డ్రైవర్ నడపలేదని కమిషనర్ చెప్పారని, అలాంటప్పుడు వాహనాన్ని నడిపిన మైనర్లపై, అందుకు అవకాశం కల్పించిన యజమానిపై ఎమ్వీ యాక్ట్ ప్రకారం చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. అలాగే ఇన్నోవాపై ప్రభుత్వ వాహనం అని మొదటి రాసి ఉందని, తర్వాత దాన్ని తొలగించినట్టు తెలిసిందని చెప్పారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు ఉపయోగించాల్సిన కారును అసాంఘిక కార్యక్రమాల కోసం ఉపయోగించారని మండిపడ్డారు. అత్యాచారానికి వినియోగించిన ఇన్నోవా కారును ఎక్కడ స్వాధీనం చేసుకున్నారో పోలీసులు చెప్పలేదని, అందులో దొరకాల్సిన కీలకమైన ఫోరెన్సిక్ ఆధారాలను తుడిచిపెట్టే ప్రయత్నం చేసినట్టు కనిపిస్తోందని రేవంత్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. తద్వారా నిందితులపై కేసును బలహీనపరిచి, శిక్ష నుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై మీడియా అడిగిన ప్రశ్నలకు సీవీ ఆనంద్ దాటవేత సమాధానాలిచ్చారని గుర్తుచేశారు.

ఇంత జరిగినా సమీక్ష లేదేమి?

హైదరాబాద్‌లో జరుగుతున్న సంఘటనలు బ్రాండ్ ఇమేజిని దెబ్బతీస్తున్నాయని, వారంపది రోజుల్లో నగర పరిధిలోనే పలు అత్యాచార ఘటనలు వెలుగుచూశారని రేవంత్ రెడ్డి అన్నారు. వీటన్నింటికీ కారణం పబ్‌లు, అక్కడ విచ్చలవిడిగా దొరుకుతున్న మాదకద్రవ్యాలేనని సూత్రీకరించారు. 18 ఏళ్ల లోపువారిని మద్యం అమ్మే ప్రదేశాలకు అనుమతించకూడదని చట్టం చెబుతోందని, కానీ అమ్నేషియా పబ్‌లో మైనర్లను ఎలా అనుమతించారని ప్రశ్నించారు. అనుమతించిన పబ్ యాజమాన్యంపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఫుడ్డింగ్ మిక్సింగ్ పబ్ కేసులోనూ అసలైన యజమానిని తప్పించారని రేవంత్ అన్నారు. వక్ఫ్ బోర్డ్ ఛైర్మెన్‌పై కేసీఆర్ ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. బాలికలపై వరుసగా అత్యాచారాలు, ఘోరాలు జరుగుతుంటే సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు ఎందుకు సమీక్ష నిర్వహించలేదని ప్రశ్నించారు.

జాతీయ, అంతర్జాతీయ అంశాలపై స్పందించే ఒవైసీ, బాలిక రేప్ విషయంలో ఎందుకు స్పందించడం లేదని అన్నారు. పబ్బులు, డ్రగ్స్‌పై ముఖ్యమంత్రికి సీపీ సీవీ ఆనంద్ నివేదిక ఇచ్చారా? ఇచ్చినా ముఖ్యమంత్రి దాన్ని పట్టించుకోలేదా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్‌ను రక్షించుకునే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందని, పోలీసులు సరైన చర్యలు తీసుకోకపోతే భౌతికదాడులతోనైనా సమాధానం చెబుతామని హెచ్చరించారు. ఎయిర్‌పోర్ట్ పబ్‌ల అనుమతులను తక్షణమే రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి

## నామమాత్రపు ప్రకటనలతో నిరుద్యోగులకు ఉపయోగం లేదు: మద్దెల




మధిర జూన్ 8 ప్రజా పాలన ప్రతినిధి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు అన్నింటికీ నోటిఫికేషన్లు విడుదల చేసి భర్తీ చేయాలని వైయస్సార్ తెలంగాణ పార్టీ దళిత విభాగం జిల్లా అధ్యక్షులు మద్దెల ప్రసాద రావు డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యలపై ప్రతి మంగళవారం వైఎస్ షర్మిల చేపడుతున్న నిరుద్యోగ దీక్ష వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించారు ఈ దీక్షకు మద్దెల ప్రసాదరావు సంఘీభావం తెలిపి ప్రసంగించారు.

రాష్ట్రంలో ఇప్పటికే టీఎస్ పోర్టల్ లో 29 లక్షల మంది నిరుద్యోగులు రిజిస్టర్ చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటుచేసిన పిఆర్సి కమిటీ చెప్పినట్లు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఒక లక్షా తొంభై ఒక్క వేల ఉద్యోగాలకు తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేసి భర్తీ చేయాలన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని ఎంతో మంది యువత ఆత్మ బలిదానాలు చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ కుటుంబానికి తప్ప నిరుద్యోగులకు ఎవరికి ఉపయోగం జరగలేదన్నారు. ఇప్పటివరకు ఉద్యోగ నోటిఫికేషన్ లేకపోవటం వల్ల నిరుద్యోగుల వయస్సు పెరిగిపోవడం వల్ల ఉద్యోగం రాధని నిర్ణయించుకుని వేరే దారి లేక అవమానం భరించలేక తమ జీవితాలను బలి చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చేందుకు అనేక దొంగ హామీలు ఇచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం, నిరుద్యోగుల ఆత్మహత్యలు నివారించేందుకు తక్షణమే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు అన్నింటికీ నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు నిరుద్యోగ భృతిపై కేసీఆర్ మాట్లాడటం లేదన్నారు. అసెంబ్లీలో నిరుద్యోగ నిరుద్యోగ భృతిపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటన చేస్తారని నిరుద్యోగులు ఎంతగానో ఎదురు చూశారని కానీ నిరుద్యోగ భృతిపై కేసీఆర్ ఎటువంటి ప్రకటన చేయకపోవడం నిరుద్యోగులను నిరుత్సాహానికి గురి చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని గతంలో చెప్పి పాలాభిషేకాలు చేయించుకున్న కెసిఆర్ మాట తప్పారని ఆయన గుర్తు చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసే విషయంలో ఈసారైనా మాట నిలుపుకోవాలని ఆయన సూచించారు.

## తాండూర్ శాసనసభ్యులు పి.రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :తాండూరు పట్టణంలోని విలియం ఉన్నాయి న్యాల్ ఆవరణలో వైభవంగా జరిగాయి జన్మదినం సందర్భంగా 362 లీడర్ టీమ్లు పాల్గొన్నాయి 25 క్లస్టర్లలో 22 గ్రామాలలో ఈ క్రీడా పోటీలు జరిగాయి ఈ సందర్భంగా గెలుపొందిన వారికి బహుమతులు నగదు బహుమతులు రోహిత్ రెడ్డి క్రీడాకారులకు అందించారు తాండూరు ప్రాంతంలో ప్రజలకు అన్యాయం జరుగుతుంటే న్యాయం చేద్దామనే అనంతరం క్రీడాకారులకు బహుమతులను అందజేశారు కార్యక్రమం ఆటపాటలతో జరిగింది. సేవఉద్దేశంతో కావడంతో రాజకీయాల్లోకి వచ్చి శాసనసభ్యులు అయ్యానని చెప్పారు ప్రజలందరూ ఆదరిస్తున్నారని తనకు మూడు సార్లు కారం ఓ పాజిటివ్ వచ్చిన ప్రజా సమస్యలను పరిష్కరిస్తుందని చెప్పారు. జన్మదినం సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజలు తనను ఆదరిస్తున్నారని వారికి రుణపడి ఉన్నానని చెప్పారు కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ ఎలాంటి గొడవ జరగకుండా సెక్యూరిటీ రక్షణ విధులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. ఫంక్షన్ హాల్ లో ప్రజలకు విందు ఏర్పాటు చేశారు వర్గం లోని అన్ని గ్రామ పంచాయతీలకు కేకులను పంపించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సర్పంచులు ఎంపీటీసీలు మార్కెట్ కమిటీ చైర్మన్ లు తదితరులు పాల్గొన్నారు

## పుట్టినరోజు సందర్భంగా నడవలేని వారికి వాకర్స్ పంపిణీ



బోనకల్, జూన్ 8 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ బోనకల్ మండల అధ్యక్షుడు గంధం వంశీ పుట్టినరోజు సందర్భంగా నడవలెని వారికి వాకర్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ ఉపాధ్యక్షుడు దామెర్ల పృధ్వి, జిల్లా ఐటీ సెల్ అధ్యక్షుడు కనక పూడి కళ్యాణ్, బి వి ఎఫ్ మండల అధ్యక్షుడు తడికమల్ల మనోజ్ కుమార్, గార్లపాడు గ్రామ కన్వీనర్ కనకపూడి కోటి, గార్లపాడు జనసేన విద్యార్థి విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గంధం ఆనంద్, గోళ్లమందల తేజ, ఇరుగు రాకేష్, కనకపూడి నాగేశ్వరరావు, ఇరుగు కృష్ణ తదితరులు పాల్గున్నారు.

## తెలుగు రాష్ట్రాలలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహించనున్న నార్త్ అమెరికా తెలుగు సొసైటీ : నూతి బాపయ్య చౌదరి




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):భాషే రమ్యం సేవే గమ్యం అంటూ ఉత్తర అమెరికా లో తెలుగు వారికి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న నార్త్ అమెరికా తెలుగు సొసైటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు నూతి బాపయ్య చౌదరి.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన నాట్స్ ఉపాధ్యక్షుడు ప్రసన్న పిన్నమనేని, రాజేష్ మాదాల తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %చీూఊ% ఆధ్వర్యంలో ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రాబోయే కాలంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విద్య, వైద్య, సాంస్కృతిక, సేవా రంగాలలో %చీూఊ% ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించబోతున్నట్లు తెలిపారు. 19 న గుంటూరు జిల్లా పెదనందిపాడులో ఐ క్యాంప్ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అమెరికా లో బాలల సంబరాలు, మహిళా సంబరాలు పేరుతో పలు సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు భవిష్యత్తు లో మరిన్ని సేవాకార్యక్రమాలు అమెరికా లో, రెండు తెలుగు రాష్ట్రాలలో వచ్చే రెండేళ్లలో భారీకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.అమెరికాలో తెలుగువారంతా కలిసి ఆడుకునే వేదికలను ఏర్పాటు చేసి క్రీడా పోటీలునిర్వహిస్తోందన్నారు.తెలుగు మహిళల్లో స్ఫూర్తినినింపేలా నాట్స్ ప్రతి ఏటా మహిళ సంబరాలు నిర్వహిస్తోందని,మహిళా సాధికారత కోసంసదస్సులు నిర్వహిస్తోందన్నారు. మహిళల్లో ఆర్థిక అక్షరాస్యత పెంచేలా అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.

అమెరికా తెలుగు సంబరాలు

ప్రతి రెండేళ్లకు ఒక్కసారి నాట్స్ అమెరికా తెలుగు సంబరాలను ఘనంగా నిర్వహిస్తుందని. తెలుగు రాష్ట్రాల నుంచి అతిరథ మహారథులను, కవులను, కళకారులను, వివిధ రంగాల ప్రముఖులనుఆహ్వానించి..తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా.. ఈ సంబరాలను నిర్వహిస్తోందని అన్నారు.వేలాది మంది పాల్గొనే ఈ తెలుగు సంబరాలు ఈ సారి 2023లో న్యూజెర్సీ వేదికగాజరగనున్నాయని తెలిపారు. అమెరికాలో తెలుగు భాష, సంస్కృతి మన రేపటి తరానికి కూడా వారసత్వంగాఅందించేందుకు అనేక కార్యక్రమాలు రూపొందించి ఆ దిశగా ముందుకు అడుగులు వేస్తోందని పేర్కొన్నారు.

## వినాయకుడి గుడి లో అన్నదానం



మధిర జూన్ 8 ఇది ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాల్టీ పరిధిలో బుధవారం నాడు స్థానిక మెయిన్ రోడ్డు దాతలు సహకారంతో అన్నదాన కార్యక్రమం ప్రతి బుధవారం జరుగుతుంది భక్తులు తెలిపారు లో వినాయకుడి గుడి వద్ద ఈ రోజు అన్నదానం జరిగినది దాత పసురా గ్రూప్ ఆఫ్ చైర్మన్ శ్రీ పబ్బతి వెంకట రవి కుమార్ దంపతులు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ పబ్బతి వెంకట రవికుమార్ కుటుంబం నిండు నూరేళ్ళు ఉండాలని వారు ప్రతి దేవాలయం ఏ కార్యక్రమం జరిగినా మేము ఉన్నాం అంటూ అన్ని దేవాలయాలు అన్న అన్నదాత గా అన్న ప్రసాదం చేస్తూ పలువురు ప్రజల్లో ప్రముఖులు మంచి పేరు తెచ్చుకున్న పబ్బతి వారు ఎక్కడున్నావ్ వారు కుటుంబాలు మంచి ఆయుష్షు ఉండాలని అని ప్రజలు కోరుకుంటున్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9848236015 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొర్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |


## మున్సిపాలిటి లోని పలు అభివృద్ధి పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



మధిర జూన్ 8 రూరల్ ప్రజా పాలన ప్రతినిధి బుధవారం నాడు మధిర పట్టణములో అడిషనల్ కలెక్టర్ స్నేహాలత మున్సిపాలిటీ లో గల క్రీడా ప్రాంగణాలను, స్మృతీ వణంలోని నర్సరీను, ట్యాంక్ బండ్ ను, మడుపల్లి వద్ద గల డి ఆర్ ఎస్ ఎస్ ఎస్ సమీకృత మార్కెట్ లను పరిశీలించినారు అనంతరం మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రగతి కార్యక్రమం భాగంగావార్డు సమస్యలపై అవగాహన కలిగిస్తూ వార్డు పరిశీలించి వార్డులో ఉన్నన సమస్యలను త్వరగా పని చేయాలి వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎ ఈనరేష్ రెడ్డి వారితో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత , కమిషనర్ రమాదేవి, టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్ మరియు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ: యాదిష్



ఇబ్రహీంపట్నం జూన్ 8 ప్రజాపాలన ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యువమోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు టి యాదిష్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం టౌన్లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది యాదిష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బండి సంజయ్ పిలుపుమేరకు భాను ప్రకాష్ గా సహకారంతో యాదిష్ ఆధ్వర్యంలో ఈనెల పదోవ తేదీన ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది కావున నాలుగు మండలాల నుంచి యువ మోర్చా నాయకులు ఈ ర్యాలీ విజయవంతం చేయాలని కోరుచున్నాం... ఎన్డీఏ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఈ రాష్ట్రానికి ఇస్తున్న నిధులను ప్రజల్లోకి విస్తృత ప్రచారం కల్పించాలని యువ మోర్చా నాయకులు కోరుతున్నారు బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి ప్రజలు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం నిధులు తో అభివృద్ధి జరుగుతుంది ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుప్పాల శాంతికుమార్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దిలీప్ గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్ శ్రీనివాస్ రెడ్డి వెంకటేష్ మహేందర్ రెడ్డి శశి ఇ పవన్. తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పనులను పర్యవేక్షించిన మున్సిపల్ ఏ.ఈ ప్రసాద్



రాయికల్, జూన్ 08 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ పట్టణాన్ని సుందరంగా,అందంగా తీర్చిదిద్దాలని పురపాలక సంఘం అభివృద్ధి చేస్తున్నట్లు, దానిలో భాగంగా రాయికల్ పట్టణ కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గల డివైడర్ సెంటర్ లైటింగ్ పనులను, డివైడర్లో మొక్కలు నాటుట కొరకు పోసిన మట్టిని మునిసిపల్ ఏ.ఈ ప్రసాద్ పర్యవేక్షించి,లైట్లు బిగిస్తున్న కార్మికులకు సూచనలు చేశారు.ఏ.ఈ తోపాటు అజయ్, రాయికల్ పట్టణ టీఆర్ఎస్ ప్రెసిడెంట్ మోరరామ్మూర్తి, సోహెల్ తదితరులు ఉన్నారు.

## దవాఖానాల్లో జెనరిక్ మెడిసన్లకే ప్రాధాన్యం...

వరంగల్, జూన్ 8,:ప్రభుత్వాసుపత్రుల్లో మందుల పంపిణీ విషయంలో సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకున్నది. డాక్టర్లు బ్రాండ్ల పేర్లను కాకుండా కేవలం మందును మాత్రమే రాయాలని అంతర్గత ఆదేశాలిచ్చింది. దాని బట్టి ప్రభుత్వ ఫార్మసీలోని జనరిక్? మెడిసిన్స్?పొందేందుకు పేషెంట్లకు సులువుగా ఉంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ప్రైవేట్ సంస్థలతో కుమ్మక్కై స్పెసిఫిక్ ?బ్రాండ్?పేర్లను రాస్తే కఠిన చర్యలు ఉంటాయని సర్కార్?హెచ్చరించింది. ఈ మేరకు అన్ని విభాగాల హెచ్ఓడీలకు ప్రభుత్వం సూచించింది. అంతేగాక ఇక నుంచి డ్రగ్స్?ఇండెంట్ ?పెట్టే బాధ్యత డాక్టర్లపై కూడా ఉన్నదని నొక్కి చెప్పింది. ఆయా విభాగాల ఇంచార్జీలు ప్రతీ నెల పేషెంట్లకు సరిపడా మందులు ఇండెంట్?పెట్టాలి. ఏ రోగానికి ఏ మందు అవసరమో స్పష్టంగా ఇవ్వాల్సి ఉంటుంది. ఒక్క మందు బయట కొనుగోలు చేయకుండా అన్ని మందులు ప్రభుత్వ ఫార్మసీల్లోనే ఉండేలా ప్లాన్?చేయనున్నారు. అది ఎంత కాస్ట్లీ మందైనా ఆసుపత్రుల్లోనే అందించేలా ఏర్పాట్లు జరగనున్నాయి.ప్రభుత్వాసుపత్రుల్లోని ఫార్మసీల్లో ఏం మందులు ఉన్నాయి? ఏ మేరకు ఉన్నాయి? వంటి వివరాలన్నీ ప్రతీ రోజు అన్ని విభాగాల డాక్టర్లకు వెళ్లనున్నాయి. డ్యూటీలకు చేరుకున్న వైద్యులకు స్టాక్?స్లిప్‌లు ఇవ్వాలని ప్రభుత్వం అన్ని ఆసుపత్రుల అధికారులకు పేర్కొన్నది. ఆ పరిస్థితిని బట్టి డాక్టర్లు మందులు రాయాల్సి ఉంటుంది. ఇప్పటికే ప్రణాళిక కూడా సిద్ధమైంది. సర్కార్? ఆసుపత్రుల్లో మందులు కొరత రాకూడదనే ఉద్దేశ్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు.ప్రభుత్వాసుపత్రుల్లోకి వచ్చే ప్రైవేట్?మెడికల్?రిప్రెజెంటివ్‌లపై సర్కార్?నిఘా పెట్టింది. అధికారుల అనుమతి లేకుండా నేరుగా డాక్టర్లతో మందుల గురించి చర్చిస్తే చర్యలు తీసుకోవాలని భావిస్తున్నది. ఇప్పటికే సీక్రెట్?టీమ్‌లను కూడా ఏర్పాటు చేసినట్లు సెక్రటేరియట్‌లోని ఓ ఉన్నతాధికారి చెప్పారు.

## రామాజీపేట గ్రామంలో గంగమ్మతల్లికి బోనాలు సమర్పించిన భక్తులు



రాయికల్, జూన్ 08 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండలం రామాజీపేట్ గ్రామంలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో భక్తులు మరియు గంగపుత్రుల మహిళలు ఇంటికొక బోనం చొప్పున డప్పు, సన్నాయివాయిద్యాల చప్పుళ్ళతో చిన్నారుల కేరింతలతో, ఆటపాటలతో, బృంద నృత్యాలతో, భక్తులు తలపై బోనాలు పెట్టుకొని ఊరేగింపుగా వెళ్లి గంగమ్మతల్లికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, గంగపుత్రుల సంఘం, తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ధర్మపురిలో పెళ్లి సంబంధాలు

ఆదిలాబాద్ జిల్లాలో డిఎస్సీ ద్వారా తెలుగు పండిట్‌గా సెలెక్ట్ అయిన లెటరు గురించి తెలిసిన బంధుమిత్రులనుండి మళ్లీ పెళ్ళి సంబంధాలు వెతుక్కుంటూ రావడం మొదలైంది. సింగరేణి కార్మికుల కుటుంబం నుంచి సంబంధం వచ్చింది. ఐదుగురు అన్నదమ్ములకు ఒక్కతె గారాల చెల్లె. పెళ్ళి చూపులకు మందమఱ్ఱి, బెల్లంపల్లి ప్రాంతానికి వెళ్ళాను. అమ్మాయి బాగానే ఉంది. వాళ్ళు తర్వాత చెప్తం అన్నారు. అమ్మాయి మెచ్చలేదని తెలిసింది. అప్పటికి 17 పెళ్ళిచూపులు అయ్యాయట. గారాల చెల్లెలు ఎవరినీ మెచ్చకపోవడం ఆనవాయితీగా సాగిందట. ఆమె మెచ్చకపోవడం చాలా బాధ అనిపించింది. జాప్తాపురం నుండి సామలవారి సంబంధం ఒకటి వచ్చింది. తండ్రి లేడు. నాకు తండ్రి లేడని, ఆ సంబంధం వద్దనిపించింది. అమ్మ తనతో కలిసి బీడీలు చేసిన సాన్నిహిత్యంతో అలిశెట్టి సంగమ్మ మనుమరాలును ఒకరిని నాకు ఇమ్మని అడిగి భంగపడింది. అలిశెట్టి సంగమ్మ కొడుకు టీచర్‌గా పనిచేస్తున్న అలిశెట్టి ఈశ్వరయ్యకు ఏడుగురు కూతుళ్ళు, ముగ్గురు కొడుకులు. ఒక మనుమరాలినైనా ఇవ్వకపోవడంతో బాధ పడినప్పటికీ ఆ తర్వాతి కాలంలో మరో మనుమరాలు భారతను తమ్ముడు గోపాల్‌కు ఇచ్చేటట్టు ఒప్పించింది అమ్మ. అప్పటికి కస్తూరి బుచ్చిరాజం చిన్న బిడ్డ చిన్నప్పుడే ఇస్తానన్న విజయలక్ష్మికి కూడా పెళ్ళి కాలేదు. మళ్ళీ ఆ సంబంధం గురించి అమ్మను అడిగారు. అమ్మ నన్ను సంప్రదించకుండానే వద్దని చెప్పేసింది. జాప్తాపురం పాత చుట్టాలనుండి రెండు సంబంధాలు వస్తే, వాటినికూడా తిరగగొట్టింది. చదువుకున్న అమ్మాయి అయితే బాగుంటుందని నేను అనుకున్నాను. అన్నకు జాప్తాపురం సంబంధాలు అడిగితే ఇవ్వలేదు. చిన్నప్పుడు అనసూయను నాకు ఇమ్మని అడిగితే అవమానించారు. ఇప్పుడు ఉద్యోగం వస్తుంది అనగానే ఇస్తానంటే చేసుకుంటానా! అని అమ్మ సంబంధాలు తిప్పికొట్టిందట!.

***ధర్మపురిలో ఫంక్షన్లు:***

ధర్మపురిలో ఆ కాలంలో రకరకాల ఫంక్షన్లకు బ్రాహ్మణులు భోజనం ముగించాక సగం ఇస్తరినిండా వదిలేసేవారు. వాటిని పని మనుషులు, మహిళలు బకెట్లలో వేసుకొని ఇంటికి తీసుకొని వెళ్ళి, కడిగి ఆరబెట్టేవారు. అవి ఎండి బియ్యంలా అయ్యేవి. వాటిని మళ్లీ బియ్యంలా వండుకొని తినేవారు. ఇప్పుడు ఆ కాలం మారింది. ఇందారపు నర్సింగరావు హైస్కూల్ హెడ్మాస్టర్, రొట్టె విశ్వనాథం, మాడిశెట్టి రామచంద్రరావు, మాడిశెట్టి లక్ష్మీకాంతం, ఇందారపు సృజన్‌రావు, డా॥ పూర్ణచందర్‌రావు దినపత్రికలు తీసుకోవడం ద్వారానే కాకుండా, అంతకన్నా మించిన సాన్నిహిత్యం ఉండేది. కొందరు పల్లెటూరి వెలమలు నెలకు నాలుగు రూపాయల దినపత్రిక చందాను కూడా, నగదు ఇవ్వలేకపోయేవారు. దాంతో దాన్యం కొలుచుకొని వచ్చేవాడిని. పత్రికని చేతిలో పట్టుకొని వెళ్ళడం అనేది ఆ రోజుల్లో గొప్ప హుందాగా ఫీలయ్యేవారు. కొందరు ఆరునెలలకు ఒకసారి కూడా ఇచ్చేవాళ్ళు కాదు. చాలా కష్టమయ్యేది. మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు (తిమ్మాపూర్), ఆగమరావు వంటి వారు కూడా దాన్యమే ఇచ్చేవారు. మద్దునూరు రాజేశ్వరరావు, రాజారాం బాపు తదితరుల తరఫున అడిగిన వెంటనే చందా పంపించేవారు. జైన ప్రకాశరావు, అప్పుడే ఒక కట్టె మిషన్ ప్రారంభించాడు. కాసెట్టి జగ్గయ్యాసారు, గూడెంగుట్ట సత్యనారాయణస్వామి గుడిని అభివృద్ధి పరుస్తూ, ప్రతి పౌర్ణమికీ వ్రతాల కార్యక్రమం ప్రాచుర్యంలోకి తెచ్చారు. అవుసుల విశ్వనాథం, మల్లమ్మగారి దాబా ఇంట్లో పెళ్ళయిన కొత్తలో ఉండేవాళ్ళం. వారిది ఆదర్శ దాంపత్యం. మల్లమ్మకు పిల్లలు కాకపోవడంతో, తానే మరొకరితో పెళ్ళి చేసింది. ముగ్గురూ కలిసి ఉండేవారు. సాయం కళాశాలలో నాకు గుర్తున్న క్లాస్‌మేట్స్ సంగనభట్ల నర్సయ్య, కాసర్ల ప్రభాకర్, బొజ్జా శంకర్, బలిపెల్లి శంకర్, మా సీనియర్లు కందుకూరి సత్యనారాయణ, కందుకూరి బీరేందర్, చిలుకముక్కు నరహరి తదితరులతో పాటు అనేకమంది స్నేహితులు సింహరాజు చంద్రమౌళి, శ్రీపాదరాజం, కస్తూరి కాశయ్య, జగ్గయ్య సార్, తిమ్మాపురం ఆగమరావు, తిమ్మాపూర్ కస్తూరి సత్యనారాయణ, కస్తూరి సత్తయ్య, కసెద్దుల సదాశివ్, కసోజుల శివరాం తదితరులు ఎందరో... వారితోపాటు కోరుట్ల నుంచి వచ్చి కాలేజీలో చేరిన మామిడి గంగరాజం, బైరి నర్సయ్య తదితరులతో అనేక స్నేహాలు. ఆ కాలంలో ధర్మపురి, లక్సెట్టిపేట మధ్య బస్సులు సరిగ్గా ఉండేవి కావు. వనమాల సహదేవ్ అన్నగారైన వనమాల ధర్మయ్య ఒక పాత టెంపో తీసుకొని వచ్చాడు. అలా అందరం కలిసి కొంతకాలం పాలెపు నరహరి ఇంట్లో కలిసి ఉన్నాను.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# మదన్ పల్లి రచ్చబండతో కాంగ్రెస్ కార్యకర్తల్లో జోష్

## కాంగ్రెస్ మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్ బ్యూరో జూన్ 08 ప్రజా పాలన : రైతు రచ్చబండ కార్యక్రమంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో రోజురోజుకు జోష్ పెరుగుతుందని కాంగ్రెస్ మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ఆశా భావం వ్యక్తం చేశారు. వికారాబాద్ మండల పరిధిలోని మదన్ పల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. మదన్ పల్లి గ్రామ ప్రవేశ ప్రధాన రోడ్డు మార్గంలో టపానులు కాలుస్తూ డప్పు వాయిద్యాలతో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ కు జయజయ నినాదాలు పలుకుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏక కాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ ఉంటుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా పథకంలో భాగంగా భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఏడాదికి ఎకరాకు 15 వేల రూపాయలు, భూమిలేని ఉపాధి హామీ కూలీలకు ప్రతి ఏడాదికి 12 వేల రూపాయలు అందజేయనున్నామని వివరించారు. అన్ని పంటలకు గిట్టుబాటు ధర కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా కల్పించారు. మూతపడిన పసుపు బోర్డును ఏర్పాటు చేస్తామని చెప్పారు. పంట నష్టపోతే తక్షణం పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతు కూలీలు కౌలు రైతులకు రైతు భీమా పథకం వర్తించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం వ్యవసాయానికి అనుబంధం చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్ ను రద్దు చేసి ధరణి స్థానంలో అందరి భూములకు రక్షణ కల్పించేలా సరికొత్త రెవెన్యూ వ్యవస్థను తీసుకొస్తామని చెప్పారు. పోడు భూముల రైతులకు అసైన్డ్ భూముల లబ్ధిదారులకు క్రయ విక్రయాలతో సహా అన్ని యాజమాన్య హక్కులు కల్పిస్తామని వెల్లడించారు. నకిలీ విత్తనాలు పురుగు మందుల విక్రయదారులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. వారి ఆస్తులు జప్తు చేసి బాధ్యులపై పీడీ యాక్ట్ కేసులతో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిర్దిష్ట ప్రణాళికతో అవినీతి రహిత పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని భరోసా కల్పించారు. రైతు కమిషన్ రైతు సమస్యల శాశ్వత పరిష్కారం కోసం చట్టబద్ధమైన అధికారులతో ఏర్పాటు చేస్తామని వివరించారు. లాభసాటి వ్యవసాయమే లక్ష్యంగా తెలంగాణ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నూతన వ్యవసాయ విధానం వంటల ప్రణాళిక రూపొందిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు రత్నా రెడ్డి జెడ్పీటీసీ మాజీ చైర్మన్ మైపాల్ రెడ్డి చామల రఘుపతి రెడ్డి ఎర్రవల్లి జాఫర్ కలో?డ నర్సిములు సతీష్ రెడ్డి మదన్ పల్లి గ్రామస్థులు సంగయ్య మాధవరెడ్డి జగదీశ్వర్ బాలయ్య రాములు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది: మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్..



పాలేరు జూన్ 8 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి సర్పంచ్ రాయపూడి నవీన్ తల్లీ గారి..యోగక్షమాలను అడిగి తెలుసున్న టి.పిసిసి ఉపాధ్యక్షులు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, అనంతరం సర్పంచ్ నవిన్ గారి నివాసంలో వారి ఆధ్వర్యంలో . ప్రెస్ మీట్ లో పాల్గొన్న టి .పీసిసి ఉపాధ్యక్షులు మాజీ మంత్రి శ్రీ.సంభాని చంద్రశేఖర్, వారు మాట్లాడుతూ వరంగల్ లో రాహుల్ గాంధీ గారు ప్రవేశపెట్టిన రైతు డిక్లరేషన్ ను ప్రజలలో బలంగా తీసుకువెళ్లాలని అన్నారు. 2023 ఎన్నికలే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. పాలేరు నియోజకవర్గం నాకు కన్నతల్లితో సమానం అని అన్నారు. ఈ నియోజకవర్గన్నీ అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హత్యాచార ఘటనలు ఎక్కువ అయి పోయాయి అని అన్నారు .అభంశుభం తెలియని పసిపిల్లలపై హత్యాచారాలు జరగడం చాలా బాధాకరం అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేసారు అన్నారు. దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుంది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మాటలకే పరిమితం అయ్యారు అని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి సామాన్యులు బతికే. పరిస్థితి ఉంద అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు .సర్పంచ్ రాయపూడి నవిన్. ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు బొందయ్య. మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న. జిల్లా మైనార్టీ నాయకులు షేక్. హుస్సేన్. మాజీ జెడ్పీటీసీ ఏడుకొండలు. మిస ముత్తయ్య. ఎంపీటీసీ దోసపటి శేఖర్. బీసీ సెల్ వెంకటేశ్వర్లు. మైనార్టీ సెల్. ఖాజామియా, నాగిరెడ్డి. తదితరులు ఉన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి



కోరుట్ల, జూన్ 08 ( ప్రజాపాలన ప్రతినిధి ): పట్టణములో జరిగిన విలేఖర్ల సమావేశాల్లో ఎన్.ఎస్.యు.ఐ జగిత్యాల జిల్లా అధ్యక్షులు సదుల వినయ్ మాట్లాడుతూ రాష్ట్రం లో ఉన్న ప్రవైట్ విద్యా సంస్థలలో చదువుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ, విద్యార్థులు ఫీజు రీయింబర్సుమెంట్ బకాయలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్సుమెంట్ విడుదల చేయకపోవడం విద్యార్థులు ఫీజులు చెల్లించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల వల్ల విద్యార్థులు త్రీవ మానసిక ఆవేదన చెందుతున్నారని, ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్సుమెంట్ బకాయలు విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలి ఎన్.ఎస్.యు.ఐ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సదుల వినయ్ డిమాండ్ చేశారు.

# ఆదివాసీ మహిళలకు అండగా ఉంటా

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ



మంచిర్యాల బ్యూరో, జూన్ 08, ప్రజాపాలన:అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపించిన ఆదివాసీ గిరిజనులకు అండగా ఉంటానని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. బుధవారం జైలు నుంచి బెయిల్ పై విడుదలైన ఆదివాసీ గిరిజనులను కలిసి వారికి పూలదండ వేసి గిరిజన సంప్రదాయం ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దండేపల్లి మండలం మాకులపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కోయ పోషగుడేం కు చెందిన ఆదివాసీలు వారికి అనాదిగా వస్తున్న పోడు భూములు సాగు చేసుకుంటే వారికి హక్కు పత్రాలు ఇవ్వాల్సింది పోయి తప్పుడు కేసులు నమోదు చేసి జైలుకు తరలించారని ఆరోపించారు. ఆదివాసీ మహిళలు అని కూడా చూడకుండా 12 మంది మహిళలను అరెస్ట్ చేసి జైల్ కు పంపినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం చేస్తున్న ఈ దుచ్ఛర్య ను కండిస్తున్నానని అన్నారు. తమకు సంబంధించిన భూముల కు పట్టాలు ఇవ్వాలని నినాదాలు చేశారు. హక్కు పత్రాలు ఇచ్చే దాక ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆదివాసీ గిరిజనులు పాల్గొన్నారు.

## లిమ్స్ హాస్పటల్ యందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

ఇబ్రహీంపట్నం జూన్ 8 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం లోని లిమ్స్ హాస్పిటల్ లో నేడు గురువారం రోజున ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం 2 గంటల వరకు ఉచిత గ్యాస్ట్రో ఎంటరాలజీ శిబిరం కిమ్స్ హాస్పిటల్ లో ఎంతో నైపుణ్యం గల డాక్టర్ వేణు గొంగటి చే నిర్వహించబడుతుంది. ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని లిమ్స్ యజమాన్యం ఈ సాదా అవకాశాన్ని అందరూ వినియోగించుకోగలరని కోరారు.




## చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### ప్రజల్లో అవగాహన కోసం సర్కిల్ కార్యాలయం గోడలపై ఛాయాచిత్రాలు ఏర్పాటు



మధిర జూన్ 8 ప్రజా పాలనప్రతినిధి పరిధిలో స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం మధిర సిఐ వడ్డేపల్లి మురళి మధిర పోలీస్ సర్కిల్ కార్యాలయం గోడలపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్రాలు ప్రజల్లో ఆలోచన రేకెత్తిస్తున్నాయి. ప్రజలకు పోలీస్ శాఖ నిరంతరం రక్షణ కల్పిస్తుంది. ఆపదలో ఉన్నప్పుడు ఏం చేయాలి అనే ఈ విషయాన్ని ఛాయాచిత్రం ద్వారా మధిర సిఐ ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తున్నారు. దీనిలో భాగంగానే విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల త్యాగాలను గుర్తు చేస్తూ ఏర్పాటుచేసిన పోలీస్ అమరవీరుల స్తూపం యొక్క చిత్రపటం ఆలోచన కలిగించే విధంగా ఉన్నాయి అదేవిధంగా ఆపదలో ఉన్నవారు 100కి ఫోన్ చేస్తే తక్షణమే పోలీసులు వచ్చి వారిని కాపాడతారని చెప్పే చిత్రపటం సైతం ఏర్పాటు చేశారు మహిళలను వేధింపులకు గురిచేస్తే షీ టీమ్ని సంప్రదించాలని చెప్పే చిత్రపటాన్ని బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అని చెప్పే చిత్రపటాలను ఏర్పాటు చేసి ప్రజలకు చట్టాల గురించి చాలా చిత్రాల ద్వారా వివరించారు

## ట్రాక్టర్ చోరీ.. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



మధిర జూన్ 8 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు స్థానిక టౌన్ పరిధిలో ట్రాక్టర్ చోరీ గురైంది. మధిర టౌన్ పోలిస్ స్టేషన్ ఎదురుగా ఓం సాయి డిజిటల్స్ ఓనర్ అంగడాల పార్వతి కు చెందిన మహేంద్ర 575 ట్రాక్టర్-%ఞా39ఔ% 9408.. స్థానిక %ఎజూ% పెట్రోల్ బంక్ పక్కన బ్రిక్స్ కంపెనీలో నిలిపి ఉంచిన ట్రాక్టర్ సోమవారం చోరీకి గురైంది. ఈ విషయమై సంబంధిత టాక్టర్ యజమాని మధిర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## అంగన్వాడీలో అక్షరాభ్యాసం: కార్పొరేటర్ లలితా రాణి..



పాలేరు జూన్ 8 ప్రజా పాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా బుధవారం59వ డివిజన్ దానవాయిగూడెం 1, అంగన్వాడీ స్కూల్ లో అక్షరాభ్యాస కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం కార్పొరేషన్ దానవాయిగూడెం 59 వ డివిజన్ కార్పొరేటర్. శ్రీమతి బట్ట పోతుల లలిత రాణి పాల్గొని పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో స్కూల్ హెచ్ఎం నాగేంద్ర ,అంగన్వాడీ టీచర్ లక్ష్మి , కార్యకర్త సుందరమ్మ ,పిల్లలు, మరియు పేరెంట్స్ పాల్గోన్నారు

## 23లక్షల నిధులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ శ్రీనివాసరావు..



తల్లాడ, జూన్ 8 (ప్రజాపాలన న్యూస్): లితల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పాఠశాల భవనాల మరమ్మతులకు 23 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులకు ఎంపీపీ శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పనులు జరగనున్నాయి. అనంతరం పల్లెప్రగతిలో భాగంగా గ్రామంలో శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రారెడ్డి, ఎంఈఓ దామోదర్ ప్రసాద్, గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, ఎంపీటీసీ బానోతు మోహన్, హెచ్ఎం వెంకటేశ్వరరావు, స్కూల్ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి చంద్రయ్య, కళ్యాణపు కృష్ణయ్య, కళ్యాణపు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# సక్సెస్ ట్రాక్ ఎక్కడానికి చిరు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో..!



మెగాస్టార్ చిరంజీవి రీఎంట్రీ తర్వాత వరుసగా సినిమాలు లైన్ లో పెడుతూ బిజీగా గడుపుతున్నారు. కరోనా పాండమిక్ వల్ల షూటింగులు డిలే అవ్వడంతో సినిమాలు విడుదల కాలేదు కానీ.. లేకపోతే ఈపాటికే రెండు లేదా మూడు చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చేవి. ఏదైతేనేం 2019లో వచ్చిన 'సైరా నరసింహా రెడ్డి' తర్వాత ఇటీవల ''ఆచార్య'' చిత్రంతో పలకరించారు చిరు.మెగా తండ్రీకొడుకులు చిరంజీవి మరియు రామ్ చరణ్ హీరోలుగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఆచార్య' సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం.. టాలీవుడ్ లో అతి పెద్ద డిజాస్టర్స్ లో ఒకటిగా నిలిచింది. దీంతో చిరు ఎన్నడూలేని విధంగా ఆడియన్స్ నుంచి ట్రోల్స్ ఎదుర్కోవాల్సి వచ్చింది.ఈ నేపథ్యంలో మెగాస్టార్ తన రాబోయే సినిమాల లైనప్ ను సవరించుకుంటున్నారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. చిరు ప్రస్తుతం నటిస్తున్న 'గాడ్ ఫాదర్' 'భోళా శంకర్' లతో పాటుగా కేఎస్ రవీంద్ర (బాబీ) ప్రాజెక్ట్స్ సెట్స్ మీద ఉన్నాయి. 'ఆచార్య' ఫ్లాప్ నుంచి బయటపడి కచ్చితంగా బ్లాక్ బస్టర్ అందుకోవాల్సిన తరుణంలో.. సీనియర్ హీరో వీటిల్లో ఏ చిత్రాన్ని ముందుగా పూర్తి చేయాలనే ఆలోచనలో పడ్డారని టాక్.మోహన్ రాజా దర్శకత్వంలో చిరు 'గాడ్ ఫాదర్' అనే పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ లో నటిస్తున్నారు. 'లూసిఫర్' కి రీమేక్ గా రూపొందుతున్న ఈ చిత్రంలో సల్మాన్ ఖాన్ – నయనతార – సత్యదేవ్ లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కొణిదెల ప్రొడక్షన్ కంపెనీ మరియు సూపర్ గుడ్ ఫిలింస్ సంస్థలు కలిసి ఈ సినిమాని నిర్మిస్తున్నాయి.అలానే మెహర్ రమేష్ దర్శకత్వంలో 'భోళా శంకర్' అనే సినిమా చేస్తున్నారు మెగాస్టార్. ఇది తమిళ మూవీ 'వేదాళం' కి రీమేక్. ఇందులో తమన్నా హీరోయిన్ గా నటిస్తుండగా.. చెల్లెలి పాత్రలో కీర్తి సురేష్ నటిస్తోంది. ఏకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ఈ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ రూపొందుతోంది.అయితే 'గాడ్ ఫాదర్' మరియు 'భోళా శంకర్' రెండూ రీమేక్ చిత్రాలే అవడం గమనార్హం. స్ట్రాంగ్ కంబ్యాక్ ఇవ్వడానికి రీమేకులను సేఫ్ ప్రాజెక్ట్స్ గా భావించవచ్చు. అదే సమయంలో అంతే రిస్క్ కూడా ఉంది. పవన్ కళ్యాణ్ చేసిన 'వకీల్ సాబ్' 'భీమ్లా నాయక్' వంటి రిమేక్ చిత్రాలు హిట్ టాక్ తెచ్చుకున్నా.. ఎలాంటి ఫలితాన్ని అందుకున్నాయో చెప్పాల్సిన అవసరం లేదు.ఇప్పుడు చిరంజీవి రీమేక్స్ తో కాకుండా స్ట్రెయిట్ మూవీతో హిట్ కొట్టాలని అనుకుంటే మాత్రం బాబీ చిత్రానికి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో రూపొందుతున్న ఈ చిత్రానికి 'వాల్తేరు వీరయ్య' అనే టైటిల్ ను ఖరారు చేసినట్లు సమాచారం. ఇందులో శృతి హాసన్ హీరోయిన్ గా నటిస్తుండగా.. రవితేజ కీలక పాత్రలో కనిపించనున్నారు. అప్పుడెప్పుడో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ చేసినప్పటికీ.. మిగతా సినిమాల షెడ్యూల్స్ ను ముందుగా పూర్తి చేస్తుండటంతో.. చిరంజీవి ఈ ప్రాజెక్ట్ పై తగినంత శ్రద్ధ చూపలేదనే కామెంట్స్ వచ్చాయి. ఇప్పుడు ఒకవేళ 'వాల్తేరు వీరయ్య' ను మొదట రిలీజ్ చేయాలని అనుకుంటే.. 'గాడ్ ఫాదర్' 'భోళా శంకర్' పనులు నెమ్మదిగా సాగే అవకాశం ఉంది. మరి సక్సెస్ ట్రాక్ ఎక్కడానికి చిరు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# సెన్సేషనల్ డైరెక్టర్ కు చరణ్ గ్రీన్ సిగ్నల్?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలిసి నటించిన ప్రతిష్టాత్మక చిత్రం 'ట్రిపుల్ ఆర్'. దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కించిన ఈ చిత్రం మార్చిలో విడుదలై సంచలన విజయాన్ని సాధించింది. వరల్డ్ వైడ్ గా ఈ మూవీ రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టడమే కాకుండా విమర్శకుల ప్రశంసలని సైతం సొంతం చేసుకుంది.వరల్డ్ వైడ్ గా రూ. 1100 కోట్లకు మించి వసూళ్లని రాబట్టడమే కాకుండా హాలీవుడ్ నటుల రచయితల ప్రశంసల్ని సైతం దక్కించుకుంది. ఇటీవల హాలీవుడ్ క్రేజీ మూవీ 'డాక్టర్ స్ట్రేంజ్' రైటర్ 'ట్రిపుల్ ఆర్' పై ప్రశంసల వర్షం కురిపించారు.వరల్డ్ వైడ్ గా హాట్ టాపిక్ గా మారిన ఈ మూవీతో రామ్ చరణ్ ఎన్టీఆర్ పాపులర్ అయ్యారు. ఇదిలా వుంటే ఈ మూవీ తరువాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ క్రేజీ డైరెక్టర్ శంకర్ డైరెక్షన్ లో ఓ భారీ మూవీని చేస్తున్న విషయం తెలిసిందే. స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు శిరీష్ అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నా



ఈ మూవీ లో రామ్ చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారంటూ వార్తలు వినిపిస్తున్నాయి. పీరియాడిక్ పొలిటికల్ డ్రామాగా రూపొందతున్న ఈ మూవీ చిత్రీకరణ దశలో వుంది.ఇప్పటికే కీలక ఘట్టాలకు సంబంధించిన షూటింగ్ పూర్తయింది. త్వరలో హైదరాబాద్ లో మరో కీలక షెడ్యూల్ ని ప్రారంభించబోతున్నారు. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్నఈ మూవీలో శ్రీకాంత్ నవీన్ చంద్ర సునీల్ అంజలి జయరామ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. %=జ%15 అనే వర్కింగ్ టైటిల్ తో రూపొందుతున్న మూవీ కోసం 'సర్కారోడు' అధికారి వంటి టైటిట్స్ ప్రచారంలో వున్నాయి. 1930 కాలం నేపథ్యంలో సాగే పీరియడిక్ డ్రామాగా ఈ మూవీని పాన్ట్... ప్రజెంట్ ల కథతో తెరకెక్కిస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి.దాదాపు 200 కోట్ల భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ మూవీ తరువాత చరణ్ ఏ దర్శకుడితో సినిమా చేయబోతున్నాడన్నది ప్రస్తుంత ఆసక్తికరంగా మారింది. ఈ మూవీ తరువాత చరణ్ 'విక్రమ్' ఫేమ్ లోకేష్ కనగరాజ్ తో ఓ భారీ యాక్షన్ డ్రామాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మూవీ తరువాత వెంటనే గౌతమ్ తిన్ననూరితో సినిమా చేయాలనుకున్న చరణ్ తాజాగా మనసు మార్చుకుని అతని స్థానంలో లోకేష్ కనగరాజ్ తో మూవీని ఫైనల్ చేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి.లోకేష్ కనగరాజ్ రీసెంట్ గా చేసిన చిత్రం 'విక్రమ్'. కమల్ హాసన్ హీరోగా నటించిన ఈ చిత్రం ఇటీవల విడుదలై సంచలన విజయాన్ని సాధించింది. ఈ సినిమాకు మల్టీవర్స్ ని సృష్టించాలని ప్లాన్ చేస్తున్న లోకేష్ కనగరాజ్ ఈ చిత్రంలో కమల్ మనవడిగా నటించిన పాత్రతో రామ్ చరణ్ వెర్షన్ ని తెరపైకి తీసుకురావాలను కుంటున్నారట. ఇది ఎంత వరకు నిజం అన్నది తెలియాలంటే ఈ వార్తలపై లోకేష్ కనగరాజ్ స్పందించేంత వరకు వేచి చూడాల్సిందే.

# పదేళ్ల తర్వాత హీరోగా ఓ ప్రయత్నం

1999 లో స్వయంవరం సినిమా తో ఇండస్ట్రీలో హీరోగా అడుగు పెట్టాడు తొట్టెంపూడి వేణు. లయ హీరోయిన్ గా నటించిన ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. హీరోగా మొదటి సినిమా తోనే సక్సెస్ ను అందుకున్న వేణు ఆ తర్వాత వరుసగా సినిమాలతో దూసుకు వచ్చాడు. అందులో కొన్ని సక్సెస్ అవ్వగా కొన్ని నిరాశ పర్చాయి.. కొన్ని సినిమాలు మ్యూజికల్ హిట్స్ గా నిలిచాయి. మొత్తానికి ఒక పది సంవత్సరాల పాటు వేణు బిజీగా సినిమాలు చేశాడు.2010 తర్వాత వరుసగా ఫ్లాప్ లు పడుతుండటంతో క్యారెక్టర్ ఆర్టిస్టగా కూడా చేసేందుకు సిద్ధం అయ్యాడు. అయినా కూడా పెద్దగా ఆఫర్లు రాలేదు. చిన్నా చితకా ఆఫర్లు వస్తుండటంతో సినిమా ఇండస్ట్రీకి దూరం అయ్యి వ్యాపారం పై దృష్టి పెట్టాడు. 2013 లో రామాచారి సినిమా తర్వాత వేణు ఇండస్ట్రీకి పూర్తిగా దూరం అయ్యాడు. దశాబ్ద కాలం తర్వాత మళ్లీ ఇప్పుడు వేణు పేరు ఇండస్ట్రీలో చర్చగా మారింది.ఇప్పటికే రవితేజ హీరోగా నటించిన రామారావు ఆన్ డ్యూటీ సినిమా లో కీలక పాత్రలో నటించాడు. క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఒకటి రెండు సినిమాల్లో నటిస్తున్నాడు.ఇదే సమయంలో హీరోగా కూడా ఒక సినిమాను చేసేందుకు వేణు సిద్ధం అయ్యాడట. చాయ్ బిస్కట్ ఫిల్మ్స్ బ్యానర్ లో సూర్య అనే నూతన దర్శకుడి దర్శకత్వం లో వేణు హీరోగా ఒక సినిమా రూపొందబోతోంది. అందుకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి.ఇండస్ట్రీకి వేణు దూరం అయ్యి పదేళ్లు అయ్యింది. ప్రేక్షకుల జనరేషన్ మారిపోయింది. ఇప్పటి యువతరం ప్రేక్షకుల్లో చాలా మందికి వేణు అంటే కనీసం తెలియదు. అయినా కూడా వేణు హీరోగా రీ ఎంట్రీ ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. కొత్త హీరో



మాదిరిగానే ఇప్పుడు వేణు రీ ఎంట్రీ ఉండబోతుంది. రీ ఎంట్రీ ఖచ్చితంగా చాలా స్ట్రాంగ్ గా ఉంటేనే జనాలు ఏమైనా రిసీవ్ చేసుకునే అవకాశం ఉంది.వేణు వరసగా క్యారెక్టర్ ఆర్టిస్టుగా మరియు అప్పుడప్పుడు హీరోగా సినిమాలు చేస్తూ ఇండస్ట్రీలో బిజీ అవ్వాలని ప్రయత్నాలు చేస్తున్నాడు.

# డైరెక్టర్లను ఉక్కిరి బిక్కిరి చేస్తున్న సీనియర్ హీరో?

సాధారణంగా తమ సినిమాలు హిట్ అయితే హీరోలు డైరెక్టర్లకు బహుమతి ఇవ్వడం సాధారణం. శ్రీమంతుడు హిట్ అయినప్పుడు కొరటాల శివకు మహేశ్ బాబు భీష్మ సూపర్ టాక్ సాధించినప్పుడు వెంకీ కుడుములకు నితిన్ కారును గిఫ్ట్ ఇచ్చారు. ఇలా చాలా మంది హీరోయి దర్శకులకు మ్యూజిక్ డైరెక్టర్లకు సినిమా బృందాలకు గిఫ్ట్ ఇవ్వడం కామన్. విక్రమ్ సినిమాతో దాదాపు నాలుగేళ్ల గ్యాప్ తర్వాత బ్లాక్బస్టర్ అందుకున్న విలక్షణ నటుడు కమల్ హాసన్ కూడా ఆ సినీ దర్శకుడు లోకేశ్ కనకరాజ్కు ఖరీదైన లగ్జరీ కారును బహుమతిగా ఇచ్చారు. స్వాతిముత్యం సాగరసంగమం వంటి క్లాసిక్ చిత్రాలు.. ఇండియన్ వంటి పేట్రియాటిక్ సినిమాలు.. దశావతరాం వంటి ప్రయోగాత్మక చిత్రాల్లో నటించి తనకంటూ ఓ మార్కు సృష్టించుకుని సినీ చరిత్రలో తనకంటూ ఓ పేజీని రాసుకున్న విలక్షణ నటుడు కమల్ హాసన్కు దాదాపు నాలుగేళ్లుగా హిట్ సినిమాలు లేవు. ప్రయోగాత్మకంగా ఉన్నా ఇటీవల చాలా వరకు ఆయన సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొడుతున్నాయి. ప్రేక్షకులను కూడా అంతగా అలరించడంలేదు. కానీ దాదాపు నాలుగేళ్ల తర్వాత ఫామ్లోకి వచ్చిన కమల్ విక్రమ్ సినిమాతో ఇటు బాక్సాఫీస్ను బద్ధలు కొట్టడమే గాక అటు ప్రేక్షకుల మనసునూ



కొల్లగొట్టారు.విక్రమ్ సినిమాతో విలక్షణ నటుడు కమల్ హాసన్ దాదాపు నాలుగేళ్ల తర్వాత సక్సెస్ అందుకున్నారు. కమల్తోపాటు ఈ సినీ బృందమంతా విజయోత్సాహంలో మునిగితేలుతున్నారు. మూవీ సక్సెస్ మీట్లతో బిజీబిజీగా గడుపుతున్నారు. ఈ క్రమంలో కమల్ విక్రమ్ మూవీ డైరెక్టర్ లోకేశ్ కనకరాజ్ను సర్ప్రైజ్ చేశారు. ఖరీదైన లగ్జరీ కారును బహుమతిగా అందజేసి లోకేశ్ను ఆశ్చర్యంలో ముంచారు. దాదాపు కోటి రూపాయలకు పైగా విలువ చేసే లెక్సాస్ లగ్జరీ కారును లోకేశుకు ఇచ్చారు కమల్.కేవలం విక్రమ్ సినిమా డైరెక్టర్కే కాదు అసిస్టెంట్ డైరెక్టర్లను కూడా కమల్ హాసన్ సర్ప్రైజ్ చేశారు. ఈ సినిమాకు పని చేసిన 13 మంది అసిస్టెంట్ డైరెక్టర్లకు అపాచీ ఆర్టీఆర్ 160 బైక్లను గిఫ్టా ఇచ్చారు. ఒక్కో బైక్ ధర సుమారు రూ.1.45 లక్షలు ఉంటుంది. విక్రమ్ సినిమా కోసం వీరంతా చాలా కష్టపడ్డారని.. వారి కష్టానికి ఫలితంగా తనకు వాళ్ల కోసం ఏదైనా చేయాలనిపించిందని కమల్ అన్నారు. అందుకే వారిని సర్ప్రైజ్ చేయడానికి బైక్లు గిఫ్టా ఇచ్చానని చెప్పారు.కమల్ సర్ప్రైజ్ గిఫ్టకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కమల్ సర్ప్రైజ్ అదిరిందంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. తన సినిమా బృందం పట్ల కమల్ హాసన్ చూపిన ప్రేమకు తాము ఫిదా అంటూ మరికొందరు పోస్ట్ చేస్తున్నారు. లోకేశ్ కనకరాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన విక్రమ్ సినిమా జూన్ 3న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది. సూర్య ఫహాద్ ఫాజిల్ విజయ్ సేతుపతి వంటి విలక్షణ నటులు సూపర్ స్టార్లు నటించిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ టాక్ను సొంతం చేసుకుంది.నాలుగేళ్లుగా హిట్ కోసం ఎదురుచూస్తున్న కమల్ హాసన్కు విక్రమ్ ఫలితం జోష్నిచ్చింది. ఈ సినిమా విడుదలైన నాలుగు రోజుల్లో దాదాపు రూ.200 కోట్లు వసూల్ చేసింది. ఇక వీకెండ్లో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాల్లో విక్రమ్ మూడో స్థానంలో నిలిచింది. ఈ మూవీని తెలుగులో విక్రమ్ హిట్ లిస్ట్ పేరుతో ప్రముఖ సినీ నిర్మాత సుధాకర్ రెడ్డి హీరో నితిన్ విడుదల చేశారు. 67 ఏళ్ల వయసులోనూ యంగ్ హీరోలకు ఏ మాత్రం తీసిపోకుండా యాక్షన్ సీన్స్లో నటించారు కమల్ హాసన్.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

## స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989